# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
20-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 195
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : తదియ తె.04.30 వరకు, నక్షత్రం: అశ్లేష, ఉ : 10.55 వరకు, వర్జ్యం: తె.12.26-02.14 వరకు, దుర్ముహూర్తం: మ.03.23-04.14 వరకు, రాహుకాలం: మ.01.59-03.36 వరకు





## నేడు 'ఇండియా' కూటమి తొలి భేటీ

నేటి నుంచి ఆగస్టు 11 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

వర్షాకాల సమావేశాల్లో కేంద్రాన్ని ఇరుకున పెట్టడంపైనే చర్చ..

**న్యూఢిల్లీ, జూలై 19 :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. అటు 26 ప్రతిపక్ష పార్టీలు బెంగళూరు భేటీతో ఏకమయ్యాయి. అయితే.. పార్లమెంట్ సమావేశాల్లో విపక్ష కూటమి 'ఇండియా' ఏకతాటిపై నడవడానికి ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఇందుకు తొలిసారిగా 'ఇండియా' కూటమి తొలిసారిగా నేడు సమావేశం కానుంది. ఈ మేరకు రాజ్యసభలోని విపక్షాల ఛాంబర్‌లో భేటీ జరగనుందని సమాచారం. వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వంపై సంధించాల్సిన ప్రశ్నల గురించి చర్చించనున్నారని ఓ విపక్ష పార్టీ నేత తెలిపారు. అయితే.. బెంగళూరులో మంగళవారం 26 విపక్ష పార్టీలు సమావేశమయ్యాయి. ఈ మేరకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిపై పోరుకు సిద్ధమయ్యాయి. విపక్ష కూటమికి 'ఇండియా' అనే పేరును కూడా

..మిగతా 2లో



## ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం

ఇది బడుగు, బలహీనవర్గాల, మైనార్టీల ప్రభుత్వం: సీఎం జగన్

ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, ఆ వర్గాలకు చెందిన ప్రతినిధులతో సీఎం జగన్ సమావేశం

ఉమ్మడి పౌరస్మృతి అంశంపై తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్న ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలు

మీ మనసు నొప్పించేలా ఎప్పుడూ కూడా ఈ ప్రభుత్వం వ్యవహరించదు

ఒక రాష్ట్రానికి పాలకుడిగా, ముఖ్యమంత్రి స్థాయిలో నేను ఉన్నాను

ముస్లిం ఆడబిడ్డల హక్కుల రక్షణ విషయంలో జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని మత పెద్దలుగా మీరు తిప్పికొట్టాలి

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

**అమరావతి, జూలై 19 (మనం న్యూస్):**

ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం... బడుగు, బలహీనవర్గాల, మైనార్టీల ప్రభుత్వమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మీరు ఎలాంటి ఆందోళనకు, భయాలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. మీ మనసు నొప్పించేలా ఎప్పుడూ కూడా ఈ ప్రభుత్వం వ్యవహరించదని సీఎం వైయస్ జగన్ హామీ ఇచ్చారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, ఆ వర్గాలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమావేశం నిర్వహించారు. ఉమ్మడి పౌరస్మృతి అంశంపై తమ

..మిగతా 2లో

## కళ్లముందే ఘోరం



ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం..

ట్రాన్స్‌ఫార్మర్ పేలి 16 మంది దుర్మరణం

విచారణకు ఆదేశించిన సీఎం పుష్కర్ సింగ్

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

విద్యుదాఘాత ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి

**డెహ్రాడూన్, జూలై 19:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడంతో విద్యుదాఘాతానికి గురై 16మంది దుర్మరణం

..మిగతా 2లో



## రేపు సీఎం జగన్ పర్యటన

ముఖ్యమంత్రి పర్యటనపై ముందస్తు భద్రత ఏర్పాట్లపై ఎస్పీతో కలిసి సమీక్షించిన కలెక్టర్

వివరాలు.. 2లో



## ఉత్తరాదిలో మళ్లీ వరద బీభత్సం

మరోమారు భయపెడుతున్న యమున నీటి ప్రవాహం

వరదముప్పుతో ఢిల్లీ వాసుల ఆందోళన

గుజరాత్‌లో భారీ వర్షాలు..

వరదనీటిలో తేలియాడిన కార్లు..!

2

## ముస్లింల మనోభావాలను దెబ్బతీయనీయం



ముస్లింల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటాం

ముస్లింలకు విరుద్ధంగా టీడీపీ నిర్ణయం ఉండదు

చంద్రబాబు హామీ

ముస్లిం పెద్దలతో సమావేశంలో చంద్రబాబు

వివరాలు.. 2లో

## విభజన హామీలు నెరవేర్చాలి

అఖిలపక్ష భేటీలో ఎంపీ విజయసాయిరెడ్డి



**న్యూఢిల్లీ, అమరావతి, జూలై 19 (మనం న్యూస్):** విభజన హామీలు నెరవేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వైఎస్సార్సీపీ తరపున ఢిల్లీలో అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర సమస్యలను లేవనెత్తారు. అనంతరం మీడియాతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక హోదా, పోలవరం నిధులు, అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. బీసీ కులగణన జరిపించాలని కోరామన్నారు. విశాఖ రైల్వే జోన్

..మిగతా 2లో

## ఆగస్టు 5నాటికి శ్రీనివాస సేతు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి

2





## ఆ శకలం రాకెట్‌దే..!

ఆస్ట్రేలియా బీచ్‌లో చంద్రయాన్-3 రాకెట్ శకలం..

ఇస్రో చీఫ్ క్లారిటీ

వివరాలు.. 2లో

### మంచిమాట

కాలం నువ్వు కలిసే
వ్యక్తులను నిర్ణయిస్తుంది,
హృదయం మీరు కోరే
వ్యక్తులను నిర్ణయిస్తుంది,
మీ ప్రవర్తన మీతో ఉండే
వారిని నిర్ణయిస్తుంది.

శుభోదయం

## జనసేన మా మిత్రపక్షం



పొత్తులపై పవన్‌తో చర్చిస్తాం: పురంధేశ్వరి

రాష్ట్రం చేస్తున్న అప్పులపై కేంద్రానికి వివరిస్తాం

**విజయవాడ, జూలై 19 (మనం న్యూస్):** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో త్వరలో భేటీ అవుతానని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రకటించారు. పొత్తుల అంశంపై కేంద్ర పార్టీదే తుది నిర్ణయం అని స్పష్టం చేశారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె ప్రభుత్వ ఆర్థిక అవకతవకలపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. వస్తున్న ఆదాయంలో

..మిగతా 2లో




## శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ

పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం

విద్యుత్ వినియోగం, సరఫరా సమస్యలపై సమీక్ష

**శ్రీసిటీ, జూలై 19, (మనం న్యూస్):** ఏపీ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (ఏపీఎస్పీడీసీఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావ్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఆయన పరిశ్రమల విద్యుత్ వినియోగంపై సమీక్ష చేశారు. పరిశ్రమల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన విద్యుత్ అంతరాయం, వోల్టేజ్ సమస్యలు, పెరిగిన విద్యుత్ మరియు ట్రూ ఆప్ చార్జీలు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంబంధిత సమస్యలపై చర్చించారు. చర్చకు వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని

..మిగతా 5లో

## నలుగురు అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు అరెస్ట్



సుమారు 41లక్షల రూపాయల విలువగల 42 ఎర్రచందనం దుంగలు, ఒక ఐచర్ ట్రక్ స్వాదీనం

అక్రమ రవాణా కట్టడికి ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటుతో పటిష్టమైన చర్యలు

అక్రమ రవాణాకు పాల్పడిన, సహకరించిన వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

నిదితులపై పిడి యాక్ట్ నమోదు

జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్

**తిరుపతి, జూలై 19, మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్., ఆదేశాల మేరకు చంద్రగిరి సబ్-డివిజన్ డిఎస్పి యశ్వంత్ సూచనలకు అనుగుణంగా భాకరాపేట సిఐ తులసీరామ్, ఎస్ఐలు వారి సిబ్బంది తిరుపతి

..మిగతా 5లో

## కళ్లముందే ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

పాలయ్యారు. మృతుల్లో పోలీసులు కూడా ఉన్నారు. ఘటనలో పలువురు గాయపడ్డారు. చమోలీ జిల్లాలోని అలకనందా నదిపై ఉన్న నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నమామీ గంగా ప్రాజెక్టులో భాగంగా అలకనందా నదిపై ఉన్న వంతెనకు విద్యుత్ ప్రవాహం జరగడం వల్ల ఈ ఘోరం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడం వల్ల వంతెన రెయిలింగ్‌కు విద్యుత్ ప్రవహించి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 'ఈ ప్రమాదంలో 16 మంది మృతి చెందారు. వారిలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, హోం గార్డులు ఉన్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు జరుగుతోంది. రెయిలింగ్‌కు విద్యుత్ ప్రవాహం జరగడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఉత్తరాఖండ్ ఏడీజీపీ వి.మురుగేశన్ వెల్లడించారు. పీపల్కోటి అవుట్ పోస్టు ఇంఛార్జి కూడా మృతి చెందినవారిలో ఉన్నారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఈ ప్రమాదం మంగళవారం రాత్రి జరిగిందని చమోలీ ఎస్పీ ప్రమేంద్ర ఢోబాల్ వెల్లడించారు. 'వంతెన వద్ద ఉన్న భద్రతాసిబ్బంది ఒకరు విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు మాకు సమాచారం అందింది'అని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 16 మంది మృతి చెందారని, మిగిలిన వారి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు.

### విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి

ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన ఘటనాస్థలాన్ని పరిశీలించనున్నారు. అలాగే ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశించారు. 'ఇది తీవ్ర దురదృష్టకర ఘటన. సహాయక చర్యల నిమిత్తం పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది ఘటనాస్థలిలో ఉన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ.. వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇది చాలా దురదృష్టకర ఘటన అని, జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ ఘటనా స్థలికి చేరుకున్నారని తెలిపారు. క్షతగాత్రులను హైయర్ సెంటర్‌కు తరలించామని, అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా ఎయిమ్స్ రిషికేష్‌కు పంపుతున్నామని చెప్పారు. బాధిత కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రుల వైద్య ఖర్చులకు రూ.1లక్ష చొప్పున అందిస్తున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్‌లో సంభవించిన విద్యుదాఘాత ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ అనూహ్య ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మేరకు హిందీలో ట్వీట్ చేశారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఎం ధామితో ఫోన్లో మాట్లాడారు. చమోలీ ఘటనపై ఆరా తీశారు. ప్రధాని మోదీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

## నేడు 'ఇండియా' కూటమి తొలి భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. గురువారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్నిపార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని ప్రయత్నిస్తున్నాయి. దేశంలో ఉన్న ప్రధాన సమస్యలను ఒకే గొంతుకగా వినిపించనున్నారు. అటు.. వర్షాకాల సమావేశాలకు ముందు పార్లమెంట్లో నేడు అఖిలపక్షాల భేటీని కేంద్రం నిర్వహించింది. సమావేశాలకు అన్ని పార్టీలు సహకరించాలని కోరింది. మణిపూర్ హింస, ధరల పెరుగుదల వంటి పలు అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నించనున్నాయి విపక్షాలు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి ఆగస్టు 11 వరకు జరగనున్నాయి. 26 పార్టీల ఇండియా కూటమికి లోక్సభలో 150 మంది సభ్యులు ఉండగా, ఎన్డీయేకు 330 మంది సభ్యులు ఉన్నారు. ఈ ఏడాది చివర్లో పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు ఉండటం, వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనుండటంతో ఈ విడత పార్లమెంటు సమావేశాలు ఆసక్తిగా కొనసాగే అవకాశముంది.

### ఇండియా పేరును అక్రమంగా ఉపయోగించారని పోలీస్ కేసు

దేశంలోని విపక్ష పార్టీలన్నీ కలిసి కూటమికి ఇండియా అని పేరును పెట్టుకోవడం తెలిసిందే. అయితే ఆ పేరును తప్పుడు ప్రచారంగా వాడుకుంటున్నట్లు పోలీస్ కేసు నమోదైంది. ఇండియా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యూఢిల్లీలోని బరాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 1950నాటి ఎంబ్లమ్స్ యాక్ట్‌లో పొందుపరిచిన అంశాల ఆధారంగా ప్రతిపక్ష కూటమి ఆమోదించుకున్న పేరుపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ పేరు సదరు చట్టానికి విరుద్ధంగా ఉందని.. విచారణ చేపట్టాలని ఫిర్యాదుదారు కోరారు. అంతే కాకుండా ఈ పేరును పెట్టుకోవడం ద్వారా 26 రాజకీయ పార్టీలు దేశం పేరును దుర్వినియోగం చేశాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

## ఆ శకలం రాకెట్‌దే..!

శ్రీహరికోట, జూలై 19 (మనం న్యూస్): ఆస్ట్రేలియా బీచ్‌లో సముద్రం నుంచి ఒడ్డుకు కొట్టుకువచ్చిన శకలం ప్రస్తుతం అందరినీ ఆకర్షిస్తోంది. అంతేకాకుండా దీనిపై ఓ వార్త కూడా హల్‌చల్‌చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ శకలాలు చంద్రయాన్‌–3 ప్రయోగానికి సంబంధించిన ఎల్వీఎం రాకెట్వని అంతా భావిస్తున్నారు. అయితే తీరంలో కనిపించిన రాకెట్ శకలంపై తాజాగా ఇస్రో చీఫ్ సోమనాథ్ స్పందించారు. తాము ఆ శకలాన్ని పరిశీలించకుండా అది తమదా కాదా అనేది చెప్పలేమన్నారు. అయితే ఆ శకలం మాత్రం కచ్చితంగా రాకెట్‌దేనని స్పష్టం చేశారు. మరో విషయం ఏమిటంటే.. అది భారత్ చెందిన రాకెట్టి కావచ్చు.. కాకపోవచ్చు అని సోమనాథ్ అభిప్రాయపడ్డారు. కాగా పశ్చిమ ఆస్ట్రేలియాలోని జురియన్ బే సమీపంలోని బీచ్‌లో అకస్మాత్తుగా రాకెట్ శకలాలకు సంబంధించిన వస్తువులా ఒకటి దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. అంతకు మందు భారత్ చంద్రయాన్‌–3ను ఎల్వీఎం రాకెట్ నింగిలోకి మోసుకెళ్లిన దృశ్యాలు ఆస్ట్రేలియన్ గగనతలంలో కనిపించడంతో ఇది చంద్రయాన్‌కు సంబంధించినది వస్తువు అయ్యుండచ్చనే ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఈ విషయంలో ఆస్ట్రేలియన్ స్పేస్ ఏజన్సీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. తాజాగా భారతీయ అంతరిక్ష సంస్థ క్లారిటీ ఇచ్చింది.

# ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అభిప్రాయాలను ముస్లిం ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, ఆ వర్గాలకు చెందిన ప్రతినిధులు ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల, మైనార్టీల ప్రభుత్వం. మీరు ఎలాంటి ఆందోళనకు, భయాలకు గురికావాల్సిన అవసరం లేదు. మీ మనసు నొప్పించేలా ఎప్పుడూ కూడా ఈ ప్రభుత్వం వ్యవహరించదు. ఉమ్మడి పౌరస్మృతి అంశంమీద డ్రాఫ్ట్ అనేది ఇప్పటివరకూ రాలేదు. అందులో ఏ అంశాలు ఉన్నాయో కూడా ఎవ్వరికీ తెలియదు. కాని మీడియాలో, పలుచోట్ల చర్చ విపరీతంగా నడుస్తోంది. వాటిని చూసి ముస్లింలు పెద్దస్థాయిలో తమ మనోభావాలను వ్యక్తంచేస్తున్నారు. కొన్ని అంశాలను మీ అందరి దృష్టికి తీసుకు వస్తున్నాను అని సీఎం అన్నారు. ఒక రాష్ట్రానికి పాలకుడిగా, ముఖ్యమంత్రి స్థాయిలో నేను ఉన్నాను. ఇలాంటి పరిస్థితుల్లో మీరు ఉంటే గనుక ఏం చేసేవారన్నదానిపై మీరు ఆలోచనలు చేసి నాకు సలహాలు ఇవ్వండి. ఇక్కడ ఇంకో విషయాన్నికూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ముస్లిం ఆడబిడ్డల హక్కుల రక్షణ విషయంలో ముస్లింలే వ్యతిరేకంగా ఉన్నారంటూ పెద్ద ప్రాపగండా నడుస్తోంది. ఇలాంటి దాన్ని మత పెద్దలుగా మీరు తిప్పికొట్టాలి. ఒకే కడుపున పుట్టిన బిడ్డల విషయంలో ఏతండ్రైనా, ఏతల్లి అయినా ఎందుకు భేదభావాలు చూపుతారు? మహిళలకు సమాన హక్కుల విషయంలో ఏ మాత్రం రాజీలేదనే విషయాన్ని మన అంతా స్పష్టం చేద్దాం. భారతదేశం చాలా విభిన్నమైనది. ఈ దేశంలో అనేక మతాలు, అనేక కులాలు, అనేక వర్గాలు ఉన్నాయి. ఒకే మతంలో ఉన్న వివిధ కులాలు, వర్గాలకూ వివిధ రకాల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉన్నాయి. వారివారి మత గ్రంధాలు, విశ్వాసాలు, ఆచరించే సంప్రదాయాల ఆధారంగా వారికి వారి పర్సనల్ లాబోర్డులు ఉన్నాయి. ఏ నియమమైనా ఏ నిబంధన అయినా సాఫీగా తీసుకురావాలనుకున్నప్పుడు నేరుగా ప్రభుత్వాలు కాకుండా ఆయా మతాలకు చెందిన సంస్థలు, పర్సనల్ లాబోర్డుల ద్వారానే చేయాలి. ఎందుకంటే వాటిమీద పూర్తి అవగాహన వారికే ఉంటుంది కాబట్టి. తప్పుడు వివరణకు తావు ఇవ్వకుండా ఉంటుంది కాబట్టి. ఒకవేళ మార్పులు అవసరం అనుకుంటే, ఈ విషయంలో సుప్రీంకోర్టు, లా కమిషన్, కేంద్ర ప్రభుత్వం కూడా అందరూ కలిసి, వివిధ మతాలకు చెందిన సంస్థలను, వారి పర్సనల్ లాబోర్డ్స్‌తో మమేకమై, వారి పర్సనల్ లాబోర్డ్స్ ద్వారా ఒకవేళ మార్పులు అవసరమైతే జరగాలి తప్ప వేరే పద్ధతిలో జరిగితే, అది ఇంత భిన్నత్వం ఉన్న మన దేశంలో తగదు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానమ్, ఉపముఖ్యమంత్రి (మైనార్టీ సంక్షేమశాఖ) అంజాద్ బాషా, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి ఏ ఎండి ఇంతియాజ్, ఎమ్మెల్యేలు అబ్దుల్ హఫీజ్ ఖాన్, నవాజ్ బాషా, షేక్ ముస్తాఫా, ఎమ్మెల్సీలు షేక్ మహమ్మద్ ఇక్బాల్, మహమ్మద్ రుహుల్లా, ఇతర ప్రజా ప్రతినిధులు, పలువురు ముస్లిం మత పెద్దలు, ఆ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముస్లింల మనోభావాలను దెబ్బతీయనీయం

అమరావతి, జూలై 19 (మనం న్యూస్): ముస్లిం మనోభావాలకు విరుద్ధంగా తెలుగుదేశం ఎలాంటి నిర్ణయం తీసుకోదని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉమ్మడి పౌరస్మృతి దేశ సంస్కృతికి విరుద్ధమని చంద్రబాబుకు వివరించినట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. చంద్రబాబుతో సమావేశం పూర్తి సంతృప్తికరంగా జరిగిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతికి మహిళలు అనుకూలంగా ఉన్నారని కొంతమంది మహిళలతో చెప్పించి బీజేపీ నాయకులు విభేదాలు సృష్టిస్తున్నారఅని ముస్లిం మతగురువు ముఫ్తీ మహ్మద్ మండిపడ్డారు.ముస్లిం సంఘాలు, మత పెద్దలతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమావేశం అయ్యారు. 'ముస్లిం మతపర విశ్వాసాలకు తప్పకుండా అండగా ఉంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో ముస్లిం మైనార్టీలు లేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఎం.ఏ. షరీఫ్ చెప్పారు. కాశ్మీర్ 370 ఆర్టికల్‌ను గతంలో జగన్మోహన్ రెడ్డి సమర్థించారు. పార్లమెంటులో ముస్లిం వ్యతిరేక చట్టాలన్నింటికీ వైకాపా మద్దతు పలికింది. నాలుగేళ్లు భాజపాతో అంటకాగిన వైకాపా ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోంది. నాలుగేళ్లుగా ముస్లిం మైనారిటీలపై జరిగిన ఏ దాడి పట్లా జగన్మోహన్ రెడ్డి స్పందించలేదు. రాజకీయ అవసరాల కోసం ముస్లిం ఓటు బ్యాంకు వాడుకునే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ముస్లింలకు అన్ని విధాలా అండగా ఉండే నేత చంద్రబాబు. మొగల్ చక్రవర్తులు, బ్రిటిష్ పాలనలో సైతం ముస్లిం మనోభావాలు గౌరవించారని షరీఫ్ చెప్పారు. ముస్లిం మతగురువులు టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యూనిఫాం సివిల్ కోడ్ బిల్లును వ్యతిరేకించాలని కోరారు. ముస్లిం మత పెద్దలతో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు చంద్రబాబును కలిశారు. అయితే, దీనిపై చంద్రబాబు స్పందిస్తూ.. ముస్లింలకు విరుద్ధంగా టీడీపీ ఏ నిర్ణయమూ తీసుకోబోదని చంద్రబాబు వారికి స్పష్టం చేశారని ముస్లిం మతగురువులు తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత వారు మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్‌లో యూసీసీ బిల్లును వ్యతిరేకించాలని తాము కోరినట్లుగా ముస్లిం మత పెద్దలు తెలిపారు. యూసీసీ దేశ సంస్కృతికి విరుద్ధమని వివరించామని చెప్పారు. ముస్లింల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటామని చంద్రబాబు చెప్పారని తెలిపారు. మతపరమైన విశ్వాసాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారని శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ చెప్పారు.

## రేపు సీఎం జగన్ పర్యటన

రేణిగుంట, జూలై 19, (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 21న తిరుపతి జిల్లాలోని వెంకటగిరి పట్టణంలో వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం కార్యక్రమంలో పాల్గొననున్నారని పర్యటనలో చిన్నపాటి లోపలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి సూచించారు. (ముందస్తు భద్రత లైజన్) భాగంగా బుధవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డితో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన 21న ఉ.9.15గం. రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 9.45 గం. వెంకటగిరి విశ్వోదయ జూనియర్ కళాశాల గ్రౌండ్ హెలిపాడ్ చేరుకుంటారు, అనంతరం 10.05 గం. బహిరంగ సభ ప్రాంగణం చేరుకొని ఫోటో సెషన్, వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి వైఎస్‌ఆర్ నేతన్న నేస్తంపై ప్రజలనుద్దేశించి ప్రసంగించి 11.50 గంటలకు త్రిభువనం వద్ద లేట్ మాజీ ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నేదురుమల్లి జనార్ధన రెడ్డి విగ్రహా ఆవిష్కరణ చేపట్టి, హెలిపాడ్ వద్ద ప్రజాప్రతినిధులతో, స్థానికులతో మాట్లాడి మ.12.25 గం. హెలిపాడ్ నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని మ.1.10 గం.కు గన్నవరం తిరుగుప్రయాణం కానున్నారని భద్రతా ఏర్పాట్లు పగడ్బందీగా వుండాలని సూచించారు. వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ రూమ్, అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని విధులు కేటాయించిన పోలీస్ అధికారులకు, పోలీసులకు భద్రతపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్ట్ సిఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ కున్వర్ బహదూర్, ఏఎస్పీలు కులశేఖర్, విమల కుమారి, వెంకట్రావు, ముని రామయ్య, డిఎస్పీలు భవ్యశ్రీ, గిరిధర్, రవీంద్ర రెడ్డి, రుయా ఆస్పత్రి సూపర్డెంట్ రవి ప్రభు, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్అండ్‌బి అధికారి సుధాకర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాదిలో మళ్లీ వరద బీభత్సం

న్యూఢిల్లీ, జూలై 19 : వరద ముప్పు నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న ఉత్తరాదిని మళ్లీ భారీ వర్షాలు వణికిస్తున్నాయి. హిమాచల్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో రెయిన్ అలర్ట్ జారీ చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక పోటెత్తిన వరదతో ప్రమాదస్థాయిని మించి ప్రవహించిన యమునా నదిలో నీటి ప్రవాహం ఇటీవల కొద్దిగా తగ్గుముఖం పట్టడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అయితే తాజా వరదలతో మరోమారు యమునానది పోటెత్తింది. పొరుగు రాష్ట్రాల్లో వర్షాలతో యమునా నది మళ్లీ 205.48 మీటర్ల నీటి ప్రవాహానికి చేరుకుని ప్రమాద స్థాయిని మించి ఉప్పొంగుతోంది. గతవారం భారీ వర్షాలతో పాటు హరియాణలోని హథినీకుండ్ బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయడంతో యమునా నది ఏకంగా 205.33 మీటర్ల ప్రమాదస్థాయిని మించి ప్రవహించింది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు సహాయ పునరావస శిబిరాలను ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు వరద ముప్పుతో కంటిమీద కునుకు కరువైన ఢిల్లీ వాసులు మరోసారి ఉలిక్కిపడ్డారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోవర్షాలు కొనసాగుతుండటం, రెయిన్ అలర్ట్స్ జారీ చేయడంతో ఉత్తరాదిని వరద వణికిస్తోంది. ఈ నెల ఆరంభంలో కుండపోతతో వరద పోటెత్తడంతో ఉత్తరాదిలోని పలు రాష్ట్రాలు జలమయమయ్యాయి. పొంగి పొర్లుతున్న నదులతో బ్రిడ్జిలు కొట్టుకుపోవడంతో పాటు వాహనాలు సైతం నీటి ఉధృతికి కొట్టుకుపోయాయి. రోడ్లు, విద్యుత్ వ్యవస్థ సహా మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. వంద మంది ప్రాణాలు కోల్పోగా కోట్లాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. గుజరాత్‌లో నూ భారీగా వర్షాలు కురుస్తున్నాయి. రాజ్‌కోట్, సూరత్, గిర్ సోమనాథ్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతున్నాయి. మంగళవారం కురిసిన వర్షాల వల్ల .. వరద లాంటి పరిస్థితి ఉత్పన్నమైంది. అనేక పట్టణాల్లో సాధారణ జనజీవనం స్తంభించిపోయింది. గిర్ సోమనాథ్ జిల్లాలో ఉన్న సూత్రపత తాలూకాలో 345 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యింది. రాష్ట్రంలో ఇదే అత్యధిక వర్షం కురిసిన ప్రాంతం.

## విపక్షాల కూటమి పేరుపై నితీశ్ కుమార్ అసంతృప్తి..

- పేరు మార్చాలని డిమాండ్



పాట్నా, జూలై 19 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీని ఓడించేడమే లక్ష్యంగా విపక్షాలు కూటమిగా ఏర్పాడ్డాయి. ఇందులో భాగంగా పట్నాలో తొలి భేటీ జరిగింది. తర్వాత బెంగళూరులో రెండోసారి సమావేశమయ్యారు. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, జేడీయూ, సహా 26 పార్టీల అధినేతలు, పార్టీ సీనియర్ నేతలు ఈ మీటింగ్ లో పాల్గొని పలు కీలకమైన అంశాలపై చర్చించారు. అయితే, విపక్ష కూటమికి ఇండియాగా పేరు పెట్టినట్లు సోమవారం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. ఈ ఇండియా పేరును తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించినట్టు తెలుస్తోంది. దీనిపై నేతలలంతా లోతుగా చర్చించి, ఏకాభిప్రాయంతో ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇండియా అనే పేరును బిహార్ సీఎం నితీశ్ కుమార్ గట్టిగా వ్యతిరేకించినట్లు సమాచారం. విపక్షాల కూటమి పేరు గురించి కాంగ్రెస్ ఏ విధంగానూ తనతో చర్చించలేదని అతడు చెప్పుకొచ్చినట్లు తెలిపారు. ఈ ఇండియా అనే పేరులో ఎన్డీయే అక్షరాలు ఉండటంపై నితీశ్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కూటమికి ఆ పేరు ఎలా పెడ్తారని భేటీలోనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నితీశ్ తోపాటు వామపక్ష నేతలు కూడా ఇండియా పేరుపై అభ్యంతరం చేస్తూ మరో పేరును సూచించినట్లు టాక్. కానీ మెజార్టీ పార్టీలు ఆమోదించడంతో నితీశ్ కుమార్ సైతం చివరికి ఒప్పుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే, ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తేవడంలో నితీశ్ కుమార్ పాత్ర ఎంతో కీలకమైనది. విపక్షాల తర్వాతి భేటీ మహారాష్ట్ర రాజధాని ముంబైలో జరుగనుంది. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గం ఈ మీటింగ్ ను ఏర్పాటు చేస్తుంది. ఈ సమావేశంలోనే ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరనే అశం, సీట్ల సర్దుబాటుపైనా ఆరోజే చర్చించే అవకాశం ఉందని నేతలు చెప్పారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో కలిసి కట్టుగా పోరాడి విజయం సాధిస్తామని విపక్ష కూటమి ధీమా వ్యక్తం చేసింది.

## జనసేన మా మిత్రపక్షం

(మొదటిపేజీ తరువాయి)

నలభై శాతం వడ్డీలకే కడుతున్నారని లెక్కల్లో చూపకుండా అప్పులు తెచ్చి వృధా చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆర్థికపరమైన వ్యవహారాల్లో కేంద్రం ఏపీని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉందని స్పష్టం చేశారు. ఏపీపై విభజన నాటికి రూ.97వేల కోట్ల భారం ఉందని చెప్పారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో రూ.2,65,365 కోట్లు అప్పు చేశారని.. నలభై వేల కోట్లు కాంట్రాక్టర్‌లకు బిల్లులు చెల్లించలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జులై వరకు నాలుగేళ్లల్లో రూ.7,14,631 కోట్లు అప్పు చేశారన్నారు. రూ.2లక్షల 39వేల 716 కోట్లు అధికారికంగా, రూ.4లక్షల 74వేల 315 కోట్లు అనధికారికంగా అప్పు తెచ్చారన్నారు. ఈ అనధికార అప్పే నేడు ఏపీ అభివృద్ధికి నిరోధకంగా మారిందని వెల్లడించారు. లిక్కర్ బాండ్స్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టి తెచ్చారన్నారు. ఉద్యోగు లను తాకట్టు పెట్టి, ప్రభుత్వ సంస్థలను పెట్టి అప్పులు చేశారని విమర్శించారు. గ్రామ పంచాయతీ నిధులు మళ్లించారన్నారు. సిం కింగ్ ఫండ్‌ను కూడా వదిలి పెట్టలేదన్నారు. ఉద్యోగుల పి.ఎఫ్ నుంచి, ఇ.యస్.ఐ నుంచి, జనరల్ పీఎఫ్ నుంచి ఇలా అనేక మా ర్గాల్లో అనధికారికంగా రూ.4,74,315 కోట్లు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. తీసుకున్న అప్పులకు యాభై వేలకోట్ల రూపాయలు వడ్డీ కింద కడుతున్నారని తెలిపారు. మద్యంపై రాబోయే ఆదాయం చూపి అప్పు తేవడం దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. ప్రభుత్వం ఆస్తులను తనఖా పెట్టి డబ్బులు తేవడం చూస్తే జగన్మోహన్ రెడ్డి తీరు అర్ధం అవుతుందని తెలిపారు. అప్పులు తెచ్చి పనులు చేసిన కాంట్రాక్టర్‌లు వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. గ్రామ సర్పంచ్‌ను ప్రజలు ఎన్నుకుంటే వారికి విలువ లేకుండా చేశారన్నారు. సర్పంచ్‌ల ఖాతాల్లో వేసిన డబ్బులను మళ్లించిన ఘ తన జగన్మోహన్ రెడ్డిదే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా నేడు సర్పంచ్‌లు ఒకే వేదికపైకి వచ్చి పోరాటం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్‌లు ఇవ్వకుండా నిధులు మళ్లించారని విరుచుకుపడ్డారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు భరోసా లేకుండా చేశారన్నారు. అసలు జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి దాపురించిందన్నారు. పొత్తుల విషయం కేంద్ర నాయకత్వం చూసుకుంటుందని తెలిపారు. సరైన సమయంలో సరైన నిర్ణయం బీజేపీ పెద్దలు తీసుకుంటారని చెప్పారు. జనసేన మా మిత్రపక్షం.. ఫోన్‌లో పవన్ కళ్యాణ్‌తో మాట్లాడాను.. త్వరలో అవకాశం బట్టి కూర్చుని మాట్లాడుకుంటాం అని ఏపీ బీజేపీ చీఫ్ వెల్లడించారు. ఇప్పటి వరకూ పొత్తులో ఉన్నా ఈ రెండు పార్టీలు కలిసి పని చేయడం లేదు. వన్ కల్యాణ్ ఎన్డీఏ సమావేశంలో పాల్గొనడం.. బీజేపీతో పొత్తు ఖాయమని.. టీడీపీ కలిసి వస్తుందో లేదో ఆ పార్టీ ఇష్టమని ప్రకటన చేసిన నేపధ్యంలో.. మరింత చొరవ తీసుకోవాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించింది. త్వరలో పవన్ తో భేటీ కావాలని పురందేశ్వరి నిర్ణయించారు.

## పాఠశాలల్లో పిల్లలకు మాతృ భాష

- హైకోర్టు కీలక వ్యాఖ్యలు

అమరావతి, జూలై 19 (మనం న్యూస్): పాఠశాలల్లో పిల్లలకు మాతృ భాషపై నేర్పటంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.. విద్యార్థులకు బేసిక్ లైన్ పరీక్షలు జరపటంలేదని, జరిపినా ఫలితాలు వెల్లడించడం లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనివల్ల మాతృ భాష రాక ఐదో క్లాస్ విద్యార్ధి రెండో క్లాస్ కూడా చదవలేక పోతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు పిటిషనర్.. అయితే, మాతృభాష తెలియకపోతే వేరే భాషలపై పట్టు ఎలా వస్తుందని ప్రశ్నించింది న్యాయస్థానం.. గతంలో మాతృ భాష రాకపోతే సిగ్గుపడే వారు.. ఇప్పుడు మాతృ బాష రాకపోతే గొప్పగా చెబుతున్నారంటూ న్యాయస్థానం వ్యాఖ్యానించింది.. విద్యార్థులు అంటే దేశానికి భావి భవిష్యత్ అని పేర్కొన్న కోర్టు.. మాతృభాష రాకపోతే ఏం చేయగలరని ప్రశ్నించింది.. సమాజంలో మేధావులు ఇంకా ఉన్నారని వారి సేవలు వినియోగించు కోవాలని న్యాయస్థానం సూచించింది.. ఇక, విద్యార్థుల్లో మాతృ భాష అధ్యయన సామర్థ్యం పెంచేందుకు ఏం చర్యలు చేపట్టారో తెలపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.

## విభజన హామీలు నెరవేర్చాలి

(మొదటిపేజీ తరువాయి)

అంశాన్ని లేవనెత్తామని, జోన్ ఏర్పాటు చేసి నాలుగేళ్లైనా అమల్లోకి రాలేదన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకించామన్నారు. నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశామన్నారు. విశాఖ ఉక్కు ఇప్పుడు నష్టాల్లో లేదన్నారు. ఏపీకి తక్షణమే ప్రత్యేక హోదా మంజూరు చేయాలి. పోలవరం ప్రాజెక్ట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఉమ్మడి పౌరస్మృతిపై ఇప్పటి వరకూ ఎలాంటి డ్రాఫ్ట్ లేదు. యూసీసీ డ్రాఫ్ట్ వచ్చిన తర్వాత మా విధానాన్ని ప్రకటిస్తాం. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలి'' అని విజయసాయిరెడ్డి కోరారు.

## ఆగష్టు 5నాటికి శ్రీనివాస సేతు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

తిరుపతి(టీటీడీ), జూలై 19, మనం న్యూస్: శ్రీనివాస సేతు నిర్మాణ పనులు ఆగష్టు 5నాటికి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం టీటీడీ పరిపాల భవనంలోని ఛాంబర్‌లో టీటీడీ, మున్సిపల్ అధికారులతో శ్రీనివాస సేతు నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన గడ్డర్స్ ఏర్పాటు తదితర పనుల ప్రక్రియ వేగవంతం చేసి ఆగష్టు 5నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ శ్రీమతి హరితను కోరారు. రోడ్లకు ఇరువైపులా మీడియన్స్, డ్రైనేజి, డివైడర్లు, సుందరీకరణ, తారు రోడ్డు పనులను ఏకకాలంలో చేపట్టాలన్నారు. నిర్మాణ పనులకు అడ్డంకిగా వున్న భూగర్భంలోని విద్యుత్ వైర్లను తొలగించేందుకు తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి సంతోష్ రావును కోరారు. మీడియన్స్ ఏర్పాటు, కాలువలు, సెంట్రల్ డివైడర్లు, వీధుల ఆధునీకరణ, అవసమయిన చోట్ల పెయింటింగ్, ఎలక్ట్రికల్, మొక్కల పెంపక పనుల పురోగతికి సంబంధించి ఒక బార్ చార్ట్‌ను ఏర్పాటు చేసుకొని, తదనుగుణంగా పనులను వేగవంతం చేయాలని ఆయన మున్సిపల్ కమీషనర్‌ను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ డెప్యూటీ మేయర్ భూమన్ అభినయ్ రెడ్డి, జేఈవో శ్రీమతి సదా భార్గవి, సిఈ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎస్ఇ శ్రీ మోహన్, ఈఈ చంద్ర శేఖర్,ఆఫ్కాన్స్ ప్రతినిధి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలలో జగనన్న సురక్ష రికార్డు

- అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి, జూలై 19, మనం న్యూస్.: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష రికార్డు అవుతుందని శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాబు అగ్రహారం పాఠశాల ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు, వన్ టౌన్ ఎస్ఐ తిమ్మయ్య, కన్వీనర్లుణేష్, హరినాథ్ నాయుడు, గిరిజ ఆధ్వర్యంలో ప్రజలకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేశ చరిత్రలో మున్నెన్నడు లేని విధంగా ప్రజలకు సంతృప్తి స్థాయిలో మేలు చేయాలని ఉద్దేశంతో సీఎం జగన్ చేపట్టిన జగనన్న సురక్ష రికార్డు సృష్టిస్తుందన్నారు. సంక్షేమ పథకాలైన ధ్రువపత్రాలైన అర్హులం దరికీ అందించాలనే సేవ యజ్ఞం ప్రజల మన్ననలను అందుకుంటుం దన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ఒక్క రోజులోనే 11 రకాల సర్టిఫికెట్లు చేతికి అందడంతో లబ్ధిదారులు కళ్ళల్లో ఆనందం తాండవిస్తుందని ఆయన అన్నారు 17 రోజుల్లో 9, 721 సచివాలయాల పరిధిలో సర్వే పూర్తి 1.73 లక్షల కస్టర్లలో 84.11 లక్షల ఇళ్లను సందర్శించిన వాలంటరీలు 51.14 వినతల పరిష్కారం అయ్యాయని ఆయన అన్నారు. సచివాలయాలు ఇన్చార్జి మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ గతంలో క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకోవాలన్న ప్రజలు అనేకసార్లు అధికారులు చుట్టూ ప్రదక్షిణ చేయవలసి వచ్చేదని నేడు ఆ పరిస్థితి లేదని అధికారులే ఇంటికి వచ్చే సర్టిఫికెట్ ఇచ్చే పరిస్థితి జగనన్న తీసుకొచ్చారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలోని పెద్దలు మేనిఫెస్టోలో 650 హామీలు ప్రజలకు ఇచ్చారని అధికారంలో వచ్చిన తర్వాత ఆ హామీలను బుట్ట దాఖలు చేశారని ఆ పార్టీ ఇచ్చిన హామీలు గురించి ప్రజలు ప్రశ్నిస్తారని ఉద్దేశంతో మేనిఫెస్టోను తమ పార్టీ వెబ్సైట్ నుంచే తొలగించేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డి .ఈ మధుసూధన, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలచంద్ర యాదవ్, రవికాంత్ గ్రామ సచివాలయం సిబ్బంది వాలంటరీలు గృహసారథులు లభ్యదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమర రాజా సంస్థని సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్



తిరుపతి, జూలై 19, మనం న్యూస్ : తిరుపతి సమీపంలోని అమర రాజా ఫ్యాక్టరీ నీ బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ శ్రీ గరెత్ విన్ ఓవెన్ మరియు వారి బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రిటిష్ హై కమిషనర్ గరెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ అమర రాజా వివిధ రంగాలలో విలువలతో కూడిన వ్యాపారాన్ని మరియు మంచి పురోగతిని సాధిస్తుంది మరియు కర్మాగారం పరిసర ప్రాంతాలు, కర్మాగారం లోపల అంతర్జాతీయ పరిమాణాలను పాటి స్తుంది మా సందర్శన ముఖ్య ఉద్దేశం అమర రాజా సంస్థతో కలిసి ఎనర్జీ రంగంలో కలిసి పనిచేయడానికి వ్యాపార అవకాశములు పరిశీలిస్తున్నాము ముఖ్యంగా మొబిలిటీ మరియు గ్రీన్ ఎనర్జీ రంగా లలో అవకాశాలను పరిశీలిస్తున్నాము. ఇప్పటికే అమర రాజా సంస్థ ఈ రంగంలో పురోగతిని సాధించింది కావున మేము కూడా సంతృపికరంగా ఈ రంగంలో అమర రాజా తో కలిసి పనిచేయడానికి వ్యాపార అవకాశాలను పరిశీలిస్తున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా అమరరాజా బ్యాటరీస్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ నరసింహులు నాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ పై కమిషనర్ మా అమర రాజ సంస్థని సందర్శించడం మాకు చాలా సంతోషదాయకం మరియు ఇలాంటి సందర్శన వలన మా సంస్థ యొక్క పరిమాణాలను మరియు ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా తెలియటానికి దోహదప డుతుంది, బ్రిటిష్ హై కమిషనర్ మా సంస్థ పాటిస్తున్న అంతర్జాతీయ పరిమాణాలను ప్రశంసించడం మాకు మా ఉద్యోగుల పనితీరు, నిబద్ధతకు నిదర్శనం. మా సంస్థ తో పని చేయడానికి ఆసక్తి చెబు తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిటిష్ హై కమిషనర్ గరెత్ విన్ ఓవెన్ తోపాటు, వరుణ్ మాలి, బ్రిటిష్ డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ , నళిని రఘురామన్, బ్రిటిష్ రాజకీయ ఆర్థిక సలహాదారు, అమర్ రాజా బాటిల్స్ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ నరసింహులు నాయుడు, లిథియం బ్యాటరీ ప్లాంట్ ఆపరేషన్స్ అండ్ ప్రొజెక్ట్ హెడ్ నిరంజన్, అమర్ రాజా బాటిల్స్ క్వాలిటీ హెడ్ సి మురళి,అమర రాజా సర్వీస్ విభాగం హెడ్ ఎస్ ఎల్ ఆర్ నాయుడు, లిథియం బ్యాటరీ ప్లాంట్ ఇంజనీరింగ్ అండ్ డిజైన్ ఏవిపి దైవ ప్రకాష్, అమర రాజా బ్యాటరీస్ ఆటోమోటివ్ విభాగం హెడ్ శ్రీనివాసరావు, అమర్ రాజా హెచ్ ఎస్ సి విభాగం హెడ్ డాక్టర్ సురేష్ మరియు అమర్ రాజా బ్యాటరీస్ టెక్నాలజీ హెడ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ నియామకం

చిత్తూరు,జూలై 19,మనం న్యూస్ : నగరపాలక సంస్థలో కారుణ్య నియామకం ద్వారా ఎం.కనకేశ్వర్ కు ఉద్యోగ నియామక ఉత్తర్వులను నగర కమిషనర్ డా. జె అరుణ బుధవారం జారీ చేశారు. నగరపాలక సంస్థలో పీహెచ్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.బాబు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుమారుడు ఎం.కనకేశ్వర్ కారుణ్య నియామకానికి దరఖాస్తు చేసుకున్నారు. నగర కమిషనర్ ధ్రువపత్రాల పరిశీలన, కుటుంబ సభ్యుల విచారణ నిర్వహించారు. అందుబాటులో ఉన్న ఖాళీలు, విద్యార్హతల మేరకు పీహెచ్ మేస్త్రిగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.కనకేశ్వర్ కు ఉద్యోగ నియామక ఉత్తర్వులను నగర మేయర్ ఎస్. అముద బుధవారం మధ్యాహ్నం అందించారు. విధుల నిర్వహణపై అవగాహన పెంచుకొని చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని మేయర్ సూచించారు.

## 1340 మంది విభిన్న ప్రతిభావంతులకు

# ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ







- ప్రభుత్వం తరపు నుండి విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి
- జిల్లా కలెక్టర్

చిత్తూరు, జూలై 19, మనం న్యూస్ : జిల్లా లోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక నాగయ్య కళాక్షేత్రం లో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలను, వినికిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు చిత్తూరు ఎంఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన సహాయం ప్రభుత్వం తరపున అందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 1340 మంది విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ట్రై సైకిల్‌లు, సెల్‌ఫోన్‌లు, వాకింగ్ స్టిక్‌లు, కృత్రిమ అవయవాలు వంటి ఉపకరణాలను, వినికిడి యంత్రాలు మొత్తం 2221 ఉపకరణాలను ఉచితంగా అందిస్తున్నారన్నారు. 2022 – 23 సంవత్సరంలో చిత్తూరు జిల్లాకు సంబంధించి 70 మందికి జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసిన వారికి మోటరైజ్డ్ స్కూటర్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అవసరమున్న వారికి బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్‌ల పంపిణీకి తప్పకుండా ప్రభుత్వం తరపున కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపకరణాలను, వినికిడి యంత్రాల పంపిణీ చేయడం జరుగుతు న్నదన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి చెందిన దాదాపు 160 మందికి ఈ ఉపకరణాలు అందించడం జరుగుతున్నదన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. నవరత్నాలు కార్యక్రమం ద్వారా విభిన్న ప్రతిభావంతుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికివిభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, అల్మికో రవి శంకర్, ప్రతి నిధులు, పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి చైర్మన్ మధుబాల చొరవ అమోఘం

- గ్రంథాలయాల అధికారుల కితాబు




మదనపల్లి, జూలై 19, మనం న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నైనారు మధుబాల చూపుతున్న చొరవ అమోఘమని పలు గ్రంథాలయాల అధికారులు కితాబునిచ్చారు. ఇందులో బాగంగా మదనపల్లి శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి, కురబల కోట గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్,బి.కొత్తకోట గ్రంధా లయ అధికారి తులసీ నాయక్,వాల్మీకిపురం గ్రంధాలయ అధికారి రమాపతి, గుర్రంకొండ గ్రంథాలయ అధికారిణి రెడ్డి రాణిలు బుధవారం మదనపల్లె పట్టణం ప్రెస్ క్లబ్ నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో మొత్తం 71 గ్రంధాలయాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి చైర్మన్ ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఈ ఏడాది మొత్తం 49 గ్రంధాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం వెనుక ఆమె పాత్ర ఎంతో ఉందని కొనియాడారు.అదేవిధంగా గ్రంధాల యాలలో అనేక రకాల పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చి పాఠకులు, విద్యార్థులలో మానసిక వికాసం,మేధోసంపత్తి పెరుగుదలకు దోహదపడుతున్నారన్నారు. ఆమె చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రంధాలయాల్లో మరిన్ని పుస్తకాలు అందుబాటులో వచ్చాయని, ముఖ్యంగా చిన్నారులకు కథల పుస్తకాలు మరియు మానసిక వికాసానికి దోహదపడే పుస్తకాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ,అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిం దన్నారు. ప్రస్తుతం గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత ఉందని, అదనపు సిబ్బంది కోసం ఆమె ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం హర్షణీ యమన్నారు. గ్రంధాలయాల మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన,నూతన గ్రంధాలయాల నిర్మాణానికి స్థలాలు కేటాయింపునకు ఆమె చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. గతంలో ఏ చైర్మన్ చేయని విధంగా నైనారు మధుబాల సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. గ్రంథాలయ అధికారులకు ఆమె సహకారం మరువలేనిదన్నారు.ఆమె సూచనలు, సలహాలు మేరకు గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేస్తామని వారు వెల్లడించారు.


# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సవాల్ విసిరిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, జూలై 19, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు పలువురు నాయకులు మాట్లాడుతూ. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిన్నటి రోజున మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఇక్కడ నాయకులు లేక అద్దె నాయకుడు ని తెచ్చుకున్నారని మాట్లాడడం జరిగింది అని మంత్రి వర్యులు మీరు సీనియర్ నాయకులు మీ వైఎస్సార్ పార్టీలో రెండో, మూడో స్థానంలో ఉంటారు. మీకు కనీస అవగాహన రాజ్యాంగ బద్ధంగా హక్కుల మీద లేకపోవడం హాస్యాస్పదం. నేను తూర్పు రాయలసీమ నుండి గెలుపొందడం జరిగింది. దాంట్లో తూర్పు రాయలసీమ పరిధిలో 36 నియోజకవర్గాలు ఉంటే అందులో కుప్పం నియోజకవర్గం ఒకటి ఇక్కడ నాలుగువేల పైచిలుక పట్టభద్రులు నా ఓటు వేశారు. నేను గెలిచిన 39 వేల పై ఓటర్లలో ఇక్కడ 4వేలపై ఓటర్లు నాకు ఓటేస్తే నేను గెలవడం జరిగింది. అలాగే లోకల్ ప్రోటోకాల్ క్రింద 36 నియోజకవర్గాల్లో ఒక నియోజకవర్గం ఎంచుకోవడానికి ఎమ్మెల్సీగా నాకు అవకాశం ఉంది. దాంట్లో భాగంగా కుప్పం నియోజకవర్గంను ఎంచుకోవడం జరిగింది. ఇక్కడ నాకు ఓటు వేసిన పట్టభద్రులపై అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి వాళ్లకు అండగా ఉండడానికి లోకల్ ప్రోటోకాల్ కింద కుప్పం నియోజకవర్గాన్ని ఎంచుకోవడం జరిగింది. బాబు గెలుపును అడ్డుకునే నాయకుడు రాష్ట్రంలోనే లేదన్నారు. ఒకవేళ తమ అధినేత కుప్పంలో ఓడిపోవడం అంటూ జరిగితే నియోజకవర్గ పరిధిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పంను వీడి వెళ్ళిపోతామని అన్నారు. అలా కాదని తమ నాయకుడు గెలుపొంది వైసిపి ఓటమి పాలు అవుతే వైసీపీ నాయకులు కుప్పంలో అడుగు పెట్టరా అంటూ ప్రశ్నించారు బీసీలపై ప్రేమ ఉంటే ఎమ్మెల్సీ భరత్ ని ఇప్పుడే మంత్రి చేయండి అని రామచంద్రారెడ్డి కుప్పంకు అద్య నాయకుడు అందుకే తరచూ కుప్పం వస్తున్నారని అన్నారు శాసనసభ్యులుగా గెలిచి పుంగనూరు కన్నా కుప్పంలోని ఎక్కువ సమయం గడుపుతున్నారంటే ఇక్కడ ఉన్న భరత్ కు చేతకాదా నాయకత్వ లక్షణాలు లేవా ఆరు నెలలు ఆంధ్రుని పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి మాటలు ఏమైందని కుప్పం చంద్రబాబు అభివృద్ధిని పరిచయం చేస్తే వైసిపి ఫ్యాక్షన్ రౌడీ లను పరిచయం చేశారు ప్రశాంతమైన కుప్పంలో శాంతిభద్రలు కాపా డండి 2024 లో కుప్పం నియోజకవర్గంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కు లక్ష ఓట్లు మెజార్టీ లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేసి గెలిపించి ముఖ్యమంత్రి చేసి రాష్టం అభివృద్ధికి నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పిఎస్. మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ వెంకటేష్, మునిసిపల్ చైర్మన్ అభ్యర్థి త్రిలోక్ నాయుడు, మాజీ తిరుపతి గంగమ్మగుడి డైరెక్టర్ మంజునాథ్, శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# బతికుండగానే మహిళ పేరుపై డెత్ సర్టిఫికెట్

- ఆపై ఆస్తి రిజిస్ట్రేషన్ చేసి అమ్మేశారు!
- మహిళ బతికుండగానే ఆమె పేరుపై నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం
- సృష్టించి ఆస్తిని రిజిస్ట్రేషన్



కుప్పం, జూలై 19, మనం న్యూస్: : మహిళ బతికుండగానే ఆమె పేరుపై నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్) సృష్టించి ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసి విక్రయించారు. కుప్పంలో చోటుచేసుకుంది. బాధిత మహిళ.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి ఆందోళనకు దిగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. తమిళనాడులోని ఆంబూర్ చెందిన రవికాంచన వర్మ అనే మహిళ బుధవారం కుప్పంలోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగింది. రవి పెరుమాళ్ అనే వ్యక్తి తాను మరణించినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రం సృష్టించి తన ఆస్తిని ఇతరులకు విక్రయించారని ఆరోపించింది. తన భర్త రవివర్మ రెండేళ్ల క్రితమే మరణించారని తెలిపింది. అయితే తాను మృతిచెందినట్లు పేర్కొంటూ కాంచన రవివర్మ పేరుతో డెత్ సర్టిఫికెట్ సృష్టించి ఇతరులకు ఆస్తిని విక్రయించారని తెలిపింది. తనకు న్యాయం చేయాలని రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులను కోరింది. 10 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని సబ్ రిజిస్ట్రార్ వెంకట సుబ్బయ్య హామీ ఇవ్వడంతో బాధితురాలు అక్కడి నుంచి వెనుదిరిగింది.

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు తిరుమంజనం సేవ

కాణిపాకం, జూలై 19, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమున శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు తిరుమంజనం సేవ (ఆలయ శుద్ధి) లో భాగంగా ఈరోజు శ్రీ వరదరాజ స్వామి ఆలయం నందు ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి గారు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో డయాలసిస్ పేషంట్లకు మందుల విరాళం



తిరుపతి, జూలై 19, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో నెఫ్రో ప్లస్ విభాగంలో డయాలసిస్ చేసుకొంటున్న పేషంట్లకు వెంకటేశ్వర ఎ.పి. స్టేట్ కిడ్నీ పేషెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట రామయ్య బుధవారం సాయంత్రం రూ. 20,000/- విలువ గల మందులను విరాళంగా అందించారు. స్విమ్స్ సం చాలకులు ఉపకులపతి సదా భార్గవి ద్వారా ఈ విరాళం అందించారు. ఈ సందర్భంగా సదా భార్గవి మాట్లాడుతూ, ఎ.పి స్టేట్ కిడ్నీ పేషంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట రామయ్య, ఎపిఎస్ పిడిసిఎల్ ఈ ఈ మురళీధర్‌రావు (కర్నూల్), వి.రెడ్డెప్ప (టీటీడీ ఉద్యోగి), టి. మునస్వామి (రిటైర్డ్ ఎస్వి యూనివర్సిటీ )కలసి 11మంది డయాలసిస్ రోగులకు నెలకు సరిపడే మందులను అందజేసి నందుకు అభినందనలు తెలియజేశారు. స్విమ్స్‌లో డయాలసిస్ చేసుకుంటున్న పేషెంట్లకు టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాణదానం ట్రస్ట్ కండిషనల్ డొనేషన్స్ ద్వారా మందులను ఉచి తంగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. శివ కుమార్, డాక్టర్. కోటిరెడ్డి, డయాలసిస్ మెడికల్ ఆఫీసర్ డావ ఆర్.డి. నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింగ్ ప్రభావతి, నెఫ్రో ప్లెస్ అసిస్టెంట్ డైరెక్టర్ భాగ్యశ్రీ, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న గారెత్ ఓవెన్



శ్రీకాళహస్తి, జూలై 19, మనం న్యూస్ : శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని బుధవారం బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అయన కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి లు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను కప్పి స్వామి వారి ప్రతిమను అందజేశారు.కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్మెంట్ వరుణ్ మాలి, పొలిటికల్ ఎకనామి అడ్వైజర్ నళిని రఘురామన్,ఒడూరు గిరిధర్ రెడ్డి, బోర్డు సభ్యులు మున్నా రాయల్,జై శ్యామ్ రాయల్, నందా, ముని రెడ్డి,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి



కాణిపాకం, జూలై 19,మనం న్యూస్ : శ్రీ స్వామి వారిని దర్శించుకున్న భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్వి. రవీంద్రన్ స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్‌స్పెక్టర్ బాబు, జిల్లా కోర్టు సిబ్బంది ఉన్నారు.

# యాసిడ్ అమ్మకందారులతో సమావేశం

చిత్తూరు, జూలై 19, మనం న్యూస్: మహిళలపై, బాలికలపై ఆసిడ్ దాడులను అరికట్టడమే లక్ష్యంగా చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఐపిఎస్ ఆదేశాను శారం సబ్-డివిజన్ పరిధిలోని యాసిడ్ విక్రయ దారులతో చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ నందు పట్టణ డి.ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా డి.ఎస్పీ మాట్లాడుతూ మహిళల పైన, బాలికల పైన ప్రాణాంతకమైన యాసిడ్ చల్లడం వంటి తీవ్రమైన నేరాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టడానికి పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. అందులో భాగంగా సబ్-డివిజన్ పరిధిలో యాసిడ్ సులభంగా మార్కెట్లో ఎక్కడ దొరుకుతుంది, ఏ ఏ దుకాణాల వారు వాటిని అమ్ముతున్నారు, వారికి సరియైన లైసెన్సులు గానీ, అధికార పత్రాలు కానీ, అనుమతులు కానీ ఉన్నాయా అనే కోణంలో ఈరోజు విక్రయ దారులతో సమావేశం ఏర్పాటు చేసామని, సంబంధిత దుకాణదారులు ఆసిడ్ ను ఎక్కడ నుండి కొనుగోలు చేస్తు న్నారు. ఏ పరిమాణంలో చేస్తున్నారు, ఎవరికి అమ్ముతున్నారు, తగిన రికార్డులను నిర్వహించాలని, యాసిడ్ నిల్వ ఉంచడానికి తగిన భద్రతా ప్రమాణా లను పాటిస్తున్నారా లేదా అనే కోణంలో కూడా ఆరా తీసారు. యాసిడ్ అమ్మకాలలో అక్రమ పద్ధతులు అనుసరించినా, పరిమితికి మించి నిల్వ చేసినా అర్హులు కాని మైనర్ బాలబాలికలకు గానీ, యువకులకు గానీ



యాసిడ్ అమ్మిన యెడల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కూడా దుకాణాదారులను హెచ్చరించారు. యాసిడ్ అమ్మకాలు జరిపే దుకాణదారులపై దాడులు నిర్వహిస్తామని అటువంటి సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు



తనిఖీలలో తేలితే వారిపై తగు క్రిమినల్ చర్యలు అపరాధ రుసుములు విధించుటకు నివేదికలు కూడా పంపుతామని తెలిపారు. ఈ కార్య క్రమంలో చిత్తూరు ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ విశ్వనాథ రెడ్డి, ఈస్ట్ ఇన్స్పెక్టర్ శ్రీ గంగి రెడ్డి, వెస్ట్ ఇన్స్పెక్టర్ శ్రీ రవి శంకర్ రెడ్డి, కల్లూర్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.శ్రీనివాసులు, సబ్-డివిజన్ ఎస్.ఐ.లు మరియు దుకాణ దారులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్‌తో సమావేశమైన కమిషనర్, డిప్యూటీ మేయర్



తిరుపతి కార్పొరేషన్, జూలై 19, మనం న్యూస్: తిరుపతిలో ప్రాజెక్టులు నిర్మించేందుకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, యూకె పెట్టుబడులు పెట్టేందుకు తిరుపతిని పరిశీలించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. యూకె ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకనమి అడ్వైజరి నళిని రఘురామన్, డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ వరుణ్ మాలితో తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ హరిత , డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలు బుధవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొదట కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలు మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివృద్ధి నిర్మాణాల కోసం యూకే ప్రాజెక్టలను ఆహ్వానిస్తున్నట్లు, ప్రాజెక్టుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను తిరుపతి నగర పాలక సంస్థ కల్పించనుందన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డెలిగేట్స్‌కు నగరా భివృద్ధిని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి వివరించారు. తమ కౌన్సిల్ ఏర్పడినాక తిరుపతి అభివృద్ధి సరవేగంగా జరుగుతున్నదని, మాస్టర్ ప్లాన్ రోడ్లతో ప్రజలకి సౌకర్యవంతంతో బాటు, స్థల విలువలు పెరగడం జరిగిందని, నగరంలోని 80 శాతం మురుగునీరు శుద్ధి చేస్తున్నా మని, మరి కొద్ది కాలంలోనే వంద శాతం మురుగునీరు శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. తిరుపతిలో ప్రాజెక్టులు పెట్టేందుకు రహదారులు, రైల్వే, ఏయిర్ పోర్ట్ అతి దగ్గరగా అందుబాటులో వున్న విషయాన్ని వారికి వివరించి, ప్రాజెక్టులను నెలకొల్పెందుకు పరిశీలించాలన్నారు. టెంపుల్ సిటీలో అభివృద్ధి చేసేందుకు యూకే కూడా ఆసక్తికరంగా ఉన్నట్లు యూకె ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నరసింహాచారి, లడ్డు భాస్కర్ రెడ్డి, నరేంద్రనాథ్, ఇమామ్ సాహెబ్, జెసిఎస్ అధ్యక్షులు బాలిశెట్టి కిశోర్, అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికృష్ణ, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఏసీ టైర్ పేలడంతో ఒకరి మృతి



బంగారుపాళ్యం, జూలై 19, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలం, బలిజపల్లి బసప్ప డాబా దగ్గర, పుంగనూరు నుండి ఆవులు తీసుకొస్తుండగా టాటా ఏసీ టైర్ పగిలి ప్రక్కకు పడిపోవడంతో, వెనుక వైపు ట్రాలీలో ఉన్న తవనం పల్లి మండలం మారేడుపల్లికి చెందిన కన్నయ్య వయస్సు సుమారు (55) సంవత్సరాలు గల వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కావడంతో వేలూరు సీఎం సి ఆసుపత్రికి బుధవారం మధ్యాహ్నం తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మరణించి నట్లు బంగారు పాల్యం పోలీసులు తెలిపారు.

## టీటీడీకి బ్యాటరీ వాహనం విరాళం



తిరుమల, జూలై 19, మనం న్యూస్: హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి బుధవారం టీటీడీకి రూ.4.5 లక్షల విలువైన బ్యాటరీతో నడిచే వాహనాన్ని (బగ్గీ) విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయం ఎదుట పూజలు నిర్వహించిన అనంతరం తిరుమల డిఐ జానకిరామిరెడ్డికి దాత బ్యాటరీ వాహనం అందజేశారు.

# మొదటి రోజు పెద్దిరెడ్డి పల్లెబాట కార్యక్రమానికి జననీరాజనం





- ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు 90 శాతం నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం
- ఉత్సాహంగా పాల్గొన్న వైసీపీ నేతలు కార్యకర్తలు

శాంతిపురం, జూలై 19, మనం న్యూస్: మండలంలో రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొలిరోజు పల్లెబాట కార్యక్రమంలో మొదటి రోజు 11 పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ప్రజలు, నేతలు నుంచి ఘనస్వాగతం లభించింది.మహిళలు ఆయనకు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలు శాసన సభ్యులుగా, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు కుప్పం నియోజక వర్గంలో రోడ్లు కూడా వేయలేదని దునుమాడారు. అలాంటి వ్యక్తిని మళ్ళీ మళ్ళీ గెలిపిస్తే కుప్పం నియో జకవర్గంలో ఇంకా సమస్యలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. ఎన్నికల ముందు సిఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు అన్ని 90శాతం దాదాపుగా నెరవేర్చారన్నారు. ప్రతి మండలంలో కోట్ల రూపాయల నిధులు వివిధ పథకాలు ద్వారా పేదలకు చేరుతోందని తెలిపారు. తన నియోజకవర్గం పుంగనూరులో మండలం మొత్తం తిరిగితే వచ్చేది 10 అర్జీలు మాత్రమే అందులో అధికంగా అర్హత లేనివే ఉంటాయి. కానీ కుప్పంలో ప్రతి పంచాయితీలో వందల కొద్ది మాకు అర్జీలు అందుతున్నాయి. తాను మంత్రి హోదాలో పర్యటన చేస్తుంటే ఇన్ని అర్జీలు వస్తుంటే మరి కుప్పంలో ఇన్ని సంవత్సారాలు చంద్రబాబు ఏమి చేసినట్టని ప్రశ్నించారు. ఇప్పుడు అధికారం లోకి వస్తే ఆరు నెలల్లో హంద్రీనీవా నీరు అందిస్తానని చంద్రబాబు అంటున్నారు. సీఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 95 శాతం హంద్రీనీవా పనులు చేస్తే ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు మిగిలిన 5 శాతం పనులు పూర్తి చేయలేదని త్వరలో ఆ పనులు తామే పూర్తి చేసి సిఎం వైఎస్ జగన్ తో ప్రారంభోత్సవం చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కుప్పం కోసం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలార్ ప్రాజెక్ట్ కు రంగం సిద్ధం చేస్తే ఈ చంద్రబాబు తమిళనాడు నేతలతో కలిసి కేసు వేయించారు.ఆ స్టే ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. కుప్పంలో చంద్రబాబు ఓడుతారా లేదా అని రాష్ట్రమంతా ఉత్కంఠగా ఎదురు చూస్తుంది.ఆయన ఓడితే రాష్ట్రానికి శని పోతుందన్నారు. అందుకే తాను ప్రతి గ్రామంలో తిరుగుతున్నానని ఇకపై ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకునే టిడిపి ఆటలు సాగ నివ్వబో మన్నారు. చంద్రబాబు ఓట్లు అడగకుండా, నామినేషన్ వేయ డానికి కూడా రాలేని వారికి ఓటు వేయడం అవసరమా? అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో భరత్ ను ఎమ్మెల్యేగా, రెడ్డప్ప ను ఎంపి గా గెలిపించాలని కోరారు.భరత్ ను శాసనసభ్యుడిగా గెలిపిస్తే కుప్పం నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్తామని ప్రకటించారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ మంత్రివర్లు పెద్దిరెడ్డి ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో కుప్పం నియోజక వర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నేను అభివృద్ధి చేయనప్పుడు చొక్కా పట్టుకుని ప్రశ్నించే హక్కు మీకుందని అన్నారు. జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మామకు వెన్నుపోటు పొడిచి అధికారాన్ని హస్తగతం చేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకునే ఏకైక వ్యక్తి చంద్రబాబుని విమర్శించారు. ఎంపీ ఎన్ రెడ్డప్ప మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీలో ఎంపీగా కొనసాగిన వ్యక్తి ప్రజలకు తెలుసా అని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి వందల సార్లు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవు తున్నానని మరోసారి తనకు ఎంపీగా అవకాశం కల్పిం చాలని ప్రజలను కోరారు. టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ నాడు రాజన్న రాజ్యాన్ని ప్రజలు స్వర్ణయుగంగా భావించారని నేడు అదే పాలన జగనన్న అందిస్తున్నారని అన్నారు. కుప్పం ప్రాంత ప్రజలకు అండదండగా ఈ రామన్న (పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి) ఉంటారని కులం, మతం, పార్టీ ప్రాంతం చూడకుండా తమకు ఓటు వేసిన వారికి వేయని వారికి సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా మనం నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కే.అర్.జే. భరత్, ఎంపి ఎన్ రెడ్డప్ప, జెడ్పి చైర్మన్, గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, నరేష్ కుమార్ రెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ డి సుధీర్, శాంతిపురం మండల జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, మాజీ రెస్కో అధ్యక్షులు జె చక్రపాణి రెడ్డి, జిల్లా మాజీ సిడిసిఎంఎస్ అధ్యక్షులు నడింపల్లి శ్యామరాజు,వైస్ ఎంపీపీలు టీవీ పట్టాభి, సీఎం సరస్వతి రమేష్, రెస్కో అధ్యక్షులు జిఎస్ సెందిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏఎస్ విద్యాసాగర్, రాష్ట్ర వన్యకుల సంఘం అధ్యక్షులు వనిత శ్రీనివాస్, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వి పెద్దన్న, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నాగభూషణమ్మ సుబ్బరాజు, అటవీ శాఖ డైరెక్టర్ జెఎం కృష్ణమూర్తి, ఒక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ విశాలాక్షి సుకుమార్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వీరభద్రప్ప, సర్పంచ్ లు తేజ మోహన్, మురళి, పుష్పావతి మంజునాథ్, పుష్ప చక్రపాణి రెడ్డి, జగదీష్, పద్మావతి భాస్కర్, చినపాపమ్మ, మునెమ్మ, చంద్రకళ గోవిందప్ప, ఎంపిటిసీలు, నేతలు పీవీ వినోద్ కుమార్, ఆరెళ్ల జయప్ప, గజ్జల రమేష్, సాని విజయ్ కుమార్, మురుగేష్, గౌస్ బేగ్, దేవేంద్రన్, బాబు రెడ్డి, అధికారులు ఎంపీడీవో ఏఎస్ హేమమాలిని,తహసిల్దారు ఏ నర్సింహులు, ఎస్సలు డి ముని స్వామి, క్రిష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు బి శ్రీనివాసులు, నరేష్, సి. సుబ్రహ్మణ్యం, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు చేసిన పాత నేరస్తుల అరెస్టు...

- రూ55,000/లు, 8 గ్రాముల బంగారు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం




చంద్రగిరి, జూలై 19, మనం న్యూస్: చంద్రగిరిలో దొంగతనాలు చేసిన నేరస్తుడు చంద్రగిరి పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద రూ 55000/లు నగదు 8 గ్రాముల బంగారు,2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాజశేఖర్ చెప్పారు. పోలీస్ స్టేషన్లో బుధవారం నేరస్తుడునీ మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మార్చి నెలలో చంద్రగిరి మండలం ఐతే పల్లి ఆలయంలో జరిగిన బంగారు మంగళసూత్రం వలె 5000 రూపాయలు చోరీ, అదేవిధంగా మండలంలోని పలు ప్రాంతాలలో జరిగిన ద్విచక్ర వాహనాల చోరీ చైన్ స్నాచింగ్‌లను తిరుపతి జిల్లా ఎస్ పి పరమేశ్వర్ రెడ్డి తొలితగతిన ఛదించాలన్న ఆదేశాలతో సిబ్బంది ముమ్మర ప్రయత్నాలు చేశామని చేశారని చెప్పారు ఎస్ఐ వంశీధర్ తన సిబ్బందితో బుధవారం ఉదయం రంగంపేట క్రాస్‌లో అనుమాన పూరితంగా చచ్చాడుతూ ఉండిన ఓ వ్యక్తిని పట్టుకొని విచారించామని తెలిపారు. అతడిని పెనుమూరుకు చెందిన వెంకటేష్ (27)గా గుర్తించమని, ఇతను పాత నేరస్తుడని, పలు చోరీలకు పాల్పడ్డాడని వివరించారు. గతంలో జైలు జీవితం కూడా గడిపాడన్నారు. అతని వద్ద నుంచి 55 వేల రూపాయల నగదు, 8 గ్రాముల బంగారాన్ని రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలియజేశారు. నేరస్థుని పట్టుకోవడంలో సర్వ చూపిన ఎస్ఐ వంశీధర్ మరియు పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గోసంరక్షణకు విరాళం



శ్రీకాళహస్తి, జూలై 19, మనం న్యూస్ : ఏర్పేడు మండలం చింతలపాలెం కు చెందిన బాలప్రసాద్ శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాలకు ఆవు దూడ, వాటి సంరక్షణకై రూ 5000లు అందజేశారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంకి విరాళంగా అందించారు. ప్రసాద్ కి అయన కుటుంబ సభ్యులుకిశ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం కల్పించిస్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గోశాల సిబ్బంది, గోశాల అర్చకులు గోవింద శర్మ పట్టణ ప్రముఖులు బాలశెట్టి నరసింహులు, పసల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాతానగర్‌లో సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే భూమన

- నగరంలో రోడ్లను ఆధునికరిస్తున్నాము
- మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, జూలై 19, మనం న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అంతర్గత మార్గాలన్నింటిని ఆధునికరించి నూతన సిసి, బిటి రోడ్లుగా ప్రారంభిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగరంలోని తాతానగర్లో సిసి రోడ్డును, కాలువలను బుధవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత , డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవళ్ళిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తాతానగర్లో గంగమ్మగుడి కూడలి నుండి ప్రశాంత్ స్కూల్ వరకు సిసి రోడ్డును, పెద్ద కాలువను 67.20 లక్షల వ్యయంతో నిర్మించి, నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. తిరుపతి పట్టణంలో పాడైపోయిన రహదారులను, ప్రాధాన్యతా క్రమంలో ఆధునికరించడం, అదేవిధంగా అవసరమైన చోట్ల నూతన రహదారులు నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో మరికొన్ని రహదారులను ప్రారంభిం చడం జరుగుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డిఈ దేవిక, నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి మునిశేఖర్ రెడ్డి, జల్లి తులసీ యాదవ్, ఇతమాకుల సురేష్ యాదవ్, చింతా భరణి యాదవ్, చింతా రమేష్ యాదవ్, రిటైర్డ్ ఏ.ఎస్.పి దేవదానం, రిటైర్డ్ డి.ఎస్.పి నంజుండప్ప, వెంకటేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## కొటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

- డాక్టర్ అరుణ



చంద్రగిరి, జూలై 19, మనం న్యూస్ : చంద్రగిరి మండల పరిధిలోని కొటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రోసి ఎయిడ్స్ మరియు ట్యూబర్క్యులోసిస్ అధికారిణి డాక్టర్ అరుణ తనిఖీ చేశారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటింటి కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా 26-6-2023 నుండి 25-07-2023 తేదీ వరకు జరుగుతున్న లెప్రోసి నమోదైన రికార్డుల రిజిష్టర్‌లను పరిశీలించారు. వైద్య అధికారులకు తగు చూచ నలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారిణి డాక్టర్ ప్రియాంక, ఎంపీహెచ్ఈఓ ఈశ్వర య్య, స్టాఫ్ నర్స్ ప్రమీల దేవి, స్రవంతి, ధనలక్ష్మి, రఘు, రమణ, జిల్లా వైద్య సిబ్బంది తిరుజ్ఞానం,మమోద్దీన్ పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేతలు



రామకుప్పం, జూలై 19, మనం న్యూస్ : రామకుప్పం మండలం మనేంద్రం గ్రామ పంచాయితీ మొద్దులువంక గ్రామం వై. సి పికి చెందిన భాస్కర్ 10 మంది అనుచరులతో బుధవారం అమరావతిలో చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్లు టీడీపీ మండల ప్రధానకార్యదర్శి నరసింహులు తెలిపారు టీడీపీలో చేరిన వైసీపీ నేతలు ఈ ప్రభుత్వం తీరు నాయకులు తీరు నచ్చకుండా పార్టీ మారినట్లు తెలిపారు అనంతరం చంద్రబాబునాయుడు మాట్లాడతూ కుప్పంలో వైసీపీ కక్ష్యతో అభివృద్ధి పనులు ఆపేసిందన్నారు రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుంది కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తుందని తెలియజెశారన్నారు. కుప్పంలో కార్యకర్తలు కృషి చేసి లక్ష్య ఓట్లు మెజార్టీతో గెలిపించాలని కోరినట్లు తెలియజేశారన్నారు.

## పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమ్మె

- మూడు నెలలుగా వేతనం చెల్లించలేదంటూ ఆవేదన..!
- హామీలతో మభ్యపెట్టడం ఎంతవరకు న్యాయం...!

రేణిగుంట, జూలై 19, మనం న్యూస్: రేణిగుంట పంచాయతీ అధికారులు ,ప్రజాప్రతినిధుల వైఖరికి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నిరసన కార్యక్రమన్ని చేపట్టారు. గత నాలుగు రోజులుగా (ఏఐటియుసి) ఆధ్వర్యంలో పనులు మానేసి పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు అధికారుల ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 18 నెలలుగా పిఎఫ్ డబ్బులు ఈఎస్ఐ, మరియు 3 నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం పరిచారు. ఈవో పిఆర్డి, సర్పంచు, వార్డ్ మెంబర్, గత వారం రోజులు ముందు నిరసన విరమించుకోమని వీరికి హామీ ఇవ్వడం జరిగింది, ఇచ్చిన గడువు సమయం, ముగిడంతో కార్మికులకు ఎటువంటి న్యాయం జరగలేదనీ బుధవారం తెల్లవారుజాము నుండి తిరిగి సమ్మెను ప్రారంభించారు. తగిన న్యాయం జరగకపోతే విధులకు వెళ్లకుండా సమ్మె ఇలాగే కొనసాగిస్తామని కార్మికులు తెలియజేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## డెంగీ నివారణపై అవగాహన



ఉరవకొండ, జులై 19, మనం న్యూస్ : డెంగీ నివారణ మాసోత్సవాలలో భాగంగా బుధవారం రాయంపల్లిలో రాకెట్ల ఆరోగ్య కేంద్రం సిబ్బంది డెంగీ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చే జ్వరాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా పగటి పూట కుట్టే టైగర్ దోమ కాటు వలన డెంగీ జ్వరం వస్తుందని, జ్వరం ,తలనొప్పి, వొళ్ళు నొప్పులు, కీళ్ళ కండరాల నొప్పులు అధికంగా ఉంటాయి. కంటి లోపల ఎర్రగా మారి కనుగ్రుడ్డు అటూఇటూ తిప్పలేక పోవడంవంటి టి లక్షణాలు ఉంటాయని తెలిపారు. దోమలు నీటిలో గ్రుడ్లు పెట్టి అభివద్ధి చెందుతాయి. కావున ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిం చాలని గ్రామస్తులకు సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, సూపర్ వైజర్ శేఖర్, సచివాలయ ఏఎన్ఎమ్ సలీమా బేగం, ఎమ్ఎల్‌హెచ్‌పీ రూపా, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి హనుమంత రెడ్డి, భగవాన్ దాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పొగాకు రామచంద్ర



అనంతపురం, జూలై 19, మనం న్యూస్ : రాష్ట్ర వాల్మీకి/ బోయ సంక్షేమం, అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన వైసిపి నేత పొగాకు రామచంద్ర బుధవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ బీసీ భవన్ లో బీసీ కార్పొరేషన్ ఎండి చంద్రశేఖర్ రాజు రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్ గా పొగాకు రామచంద్ర చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, వాల్మీకి సంఘం నేతలు పొగాకు రామచంద్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వాల్మీకి/ బోయ కార్పొరేషన్ చైర్మన్ గా పొగాకు రామచంద్ర రెండేళ్ల పాటు కొనసాగుతారు. కార్యక్రమంలో 56 బిసి కులాల కార్పొరేషన్ కోఆర్డినేటర్ ప్రవీణ్, వైసిపి నేతలు కర్రా సంజీవరెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, చంద్రగిరి వీర నారాయణరెడ్డి, పాదయాత్ర నటేష్, వెంకటగిరి పాల్యం హనుమంత రెడ్డి, చిన్నపరెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుట్టూరు సురేష్, అమ్మవారి పల్లి ప్రసాద్ రెడ్డి వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు, కష్ణ, గుంటూరు జిల్లాల వాల్మీకి నేతలు, పెనుకొండ నియోజకవర్గానికి చెందిన వైసిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమర్షియల్ కాంప్లెక్స్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించిన వేణురెడ్డి



హిందూపురం రూరల్ జూలై 19 మనం న్యూస్ : హిందూపురం నియోజకవర్గ వైకాపా పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి నాయకుడు వేణురెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలసి మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భముగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి ఎన్నో కార్యాలయాలు చూట్టు తిరిగిన సమస్యలు తీరలేదు .హిందూపురం ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డిని 10 రోజుల ముందు కలిసి కాంప్లెక్స్ సమస్యను విన్నవించారన్నారు.అయితే కలిసిన 10 రోజులు గడవకముందే సమస్యలను పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, ప్రెసిడెంట్ నిమ్మకాయల రాము, సెక్రటరీ నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రెహమాన్, జాయింట్ సెక్రెటరీ వినయ్ కుమార్, ట్రెజరర్ చంద్ర, సతీష్ కుమార్, ఇమ్రాన్ ముక్తఆరు, క్రిష్టప్ప, నరసయ్య, మాజీ కౌన్సిలర్ రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి




సత్యసాయి జిల్లా, జూలై 19 మనం ప్రతినిధి : స్పెషల్ సమ్మర్ రివిజన్ ఫైనల్ పబ్లికేషన్ నేపథ్యంలో ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టర్ లోని విసి హాల్ నుంచి స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2023 ఫైనల్ పబ్లికేషన్ పై పెనుకొండ సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, బిఎల్ఓలు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2023 ఫైనల్ పబ్లికేషన్ లో భాగంగా ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు నెల 21వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని, నెలరోజుల పాటు నిర్వహించే సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ నేపథ్యంలో బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్)లకు శిక్షణ పెండింగ్ ఉంటే ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లే ముందు సర్వే ఎలా చేపట్టాలని దానిపై శిక్షణ అవసరమన్నారు. బిఎల్ఓ విజిట్ షెడ్యూల్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వాలన్నారు. ఈనెల 21వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్ లతో సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని మొదలు పెట్టాలన్నారు. ఈ సర్వేలో వాలంటీర్లు ఎట్టి పరిస్థితుల్లో పాల్గొనేందుకు వీలులేదన్నారు. సర్వే జాగ్రత్తగా చేస్తే ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు రావని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ ఫైనల్ పబ్లికేషన్ కు సంబంధించి మార్పులు, చేర్పులు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. మార్పులు, చేర్పులు 100 శాతం పరిశీలన చేయాలన్నారు. 4 శాతం కంటే ఎక్కువగా అడిషన్స్ ఉంటే ఏఈఆర్ఓలు పరిశీలన చేసి రిపోర్ట్ అందించాలని, 2 శాతం కంటే ఎక్కువగా తొలగింపులు (డిలీషన్స్) ఉంటే ఈఆర్వోలు పరిశీలన చేయాలని, వ్యక్తిగతంగా ప్రతి



మార్పులు, చేర్పులను పరిశీలన చేసి రిపోర్ట్ అందించాలన్నారు. వచ్చిన ఫిర్యాదులు ఎంతవరకు నిజమో క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ఇంటింటికి వెళ్తున్నారా లేదా అనేది కూడా పరిశీలించాలని, ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు మొబైల్ ద్వారా ఒక ఫోటో తీసుకోవాలన్నారు. జాగ్రత్తగా ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కొండయ్య, కదిరి ఆర్డీవో రాఘవేంద్ర, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు నాణ్యతగా ఉండాలి

- పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దు నాడు నేడులో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- అన్ని స్కూళ్లలో నిరంతర విద్యుత్తుహొహొ శుద్ధి నీరుహొ ఏర్పాటు చేయాలి
- జిల్లా సంయుక్త కలెక్టర్ టీఎస్ చేతన్



సత్యసాయి జిల్లా, జూలై 19, మనం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ మనబడి నాడు -నేడుహొ పనులు పారదర్శకంగాపనులు నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్‌హొ టీఎస్‌హొ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనిహొ మినీ కాన్ఫరెన్స్‌హొ హాలు నందుహొహొ జిల్లాలోనాడు నేడు ఫేస్ టూహొకార్యక్రమాల అమలులో వెనకబడిన మండలాల, హొ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తో మరియు ఫీల్డ్ ఇంజనీర్లతో, ఎంఈఓ లతోహొ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి, ఇంజనీర్లు అన్వర్ భాష, వెంకటరమణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్‌హొ మాటాడుతూ. విద్యాభివద్ధి ద్వారా ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండవ దశ నాడు నేడు పనులు చేపట్టింది. ఇందులో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు బాధ్యతతో పనులు చేయించాలన్నారు. మనబడి నాడు నేడు కింద రెండవ దశలో 5 విధములుగా పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో 1) 10 అంశాలలో నాడు నేడు క్రింద పాఠశాలలు మరియు కళాశాలలోహొ వసతుల కల్పన, 2) పాఠశాలల్లో అదనపు తరగతి గదులు నిర్మాణం, 3) అంగన్వాడీ లలో అదనపు తరగతి గదులు నిర్మాణం, 4) అంగన్వాడీలలోహొ పూర్తిస్థాయి మరమ్మతులు, 5) అంగన్వాడీ లలో పార్షియల్ మరమ్మతులుహొ చేపట్టాలని తెలిపారు.హొ మనబడి నాడు నేడు కార్యక్రమంలో భాగంగా రక్షిత త్రాగునీటి కోసం నీటి శుద్ధి యంత్రాలు ఏర్పాటు,హొ బాలురు బాలికలకు వేరువేరుగా మరుగుదొడ్లు, కరెంట్ సౌకర్యము, ఇంగ్లీష్ ల్యాబ్లలహొ ఏర్పాటు, గదులలో ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు ఏర్పాటు, పాఠశాల భవనాలకు పెయింటింగ్, అదుపు తరగతి గదుల ప్రహరీల నిర్మాణం పలు అంశాలపైహొ సమీక్షించారు, జిల్లాలో 2. క్రింద 1081హొ పాఠశాలలో ఎంపిక చేయడం జరిగింది %హొష్ట్రఢ 2 హొ% క్రిందహొ జిల్లాలో631 పాఠశాలలోహొవివిధ దశలలోహొ నాడు నేడు పనులు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 10 మండలాలలో చాలా వెనకబడి ఉన్నాయని తెలిపారు, మడకశిర, గ్రోళ్ళ, గోరంట్ల, పెనుగొండ ,హిందూపురంహొ అర్బన్, చిలమత్తూరు, బుక్కపట్నం, అమలాపురం, ధర్మవరం,హొ అర్బన్ ప్రాంతాలలో నాడు నేడు పనులలో పురోగతిలో ఉండాలని తెలిపారు. రెండవదశ మనబడి నాడు నేడు పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని అధికారులకు స్పష్టం చేశారు.హొ నాడు నేడు పనులకు ఇసుక, సిమెంట్ కొరత లేకుండా చూడాలని ఇంజనీర్లను ఆదేశించారు.అధికారులు పాఠశాలలో జరుగుతున్నహొ పనులలో తప్పనిసరిగా నాణ్యతను తనిఖీ చేయాలన్నారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఖర్చుహొ వివరాలను ఆన్లైన్ లో నమోదుహొ చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఫోటో క్యాప్చరింగ్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో పనులు చేపట్టిన పనులనుహొ క్షేత్ర స్థాయి ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతివారం తప్పనిసరిగా పనుల పురోగతిని తెలియజేసేలా ఫోటోలు తీసి మనబడి నాడు నేడు యాప్ లోహొ అప్లోడ్ చేయాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నేడు పనులలో రోజురోజుకు పురోగతి కనిపించేలా పనులుహొ చేపట్టాలన్నారు. పనులకు సంబంధించి ఇసుక, సిమెంట్ మెటీరియల్ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా నిర్మాణ ఏజెన్సీలు సరిగ్గా పనిచేయకుంటే వారిని తొలగించి నూతన ఏజెన్సీలకు పని అప్పగించాలని సూచించారు. ఇంజనీర్లకుఅప్పగించిన పనులను బాధ్యతాయుతంగా పూర్తిచేసిహొ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు కషి చేయాలనిహొ జిల్లా సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి బుధవారం నాడు నేడు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే సమావేశంలో కచ్చితంగా ఎంపీడీవోలు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డి, పది మండలాల ఎంఈఓ లు, ఫీల్డ్ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేధావివర్గం మౌనం ప్రజానీకానికి శ్రేయస్సాకారం కాదు



ఓబుల దేవర, చెరువు, జులై 19, మనం న్యూస్ : జర్నలిస్టుల వంటి మేధావివర్గం దీక్షలు చేస్తూ శిబిరానికి మాత్రమే పరిమితం కావడంతో సమాజంలో జరుగుతున్న మంచి చెడుల పర్యవేక్షణ కొరవడడం ప్రజానికానికి శ్రేయస్సాకారం కాదని అర్పిపీ జిల్లా కార్యదర్శి నాగన్న అభిప్రాయపడ్డారు. ఇంటి స్థలాలు కోసం మూడవ రోజు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న మీడియా ప్రతినిధులకు అర్పిపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సదర్భంగా వారు తహశీల్దార్ రామనాథరెడ్డిని కలసి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం రిలే నిరాహారదీక్షలు చేస్తున్న మీడియా ప్రతినిధులకు సంఘీభావం తెలిపారు. ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు వెంటనే మంజూరు చెయ్యాలని, లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. అంతకు ముందు సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి రమణ, సీఐటీయూ మండల అధ్యక్షుడు కుల్లాయప్ప, మండల కార్యదర్శి శ్రీరాములు పారిశుధ్య కార్మికులతో కలిసి రిలే నిరాహారదీక్షలు చేస్తున్న మీడియా ప్రతినిధులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్పిపి నాయకులు డివిజన్ కార్యదర్శి ఎస్ మున్నా, మండల కార్యదర్శి శశికుమార్, రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవర అరుణ్ కుమార్, నాయకులు వెంకటేష్, వెంకటనారాయణ, మంజునాథ్, ఈశ్వరప్ప, రమణప్ప, ఉత్తన్న, నరసింహులు, మహిళా నాయకురాలు రాజమ్మ, రమణమ్మ సంఘీభావం తెలిపారు.

## పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



రొద్దం, జులై 19, మనం న్యూస్ : మండలంలోని గౌరాజుపల్లి, యం.కొత్తపల్లి గ్రామాల యందు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రామసుబ్బయ్య, డాక్టర్ రవి కిషోర్, పెనుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు కే .స్వయంప్రభ పత్తి పంటను పరిశీలించారు. తరువాత రైతులతో సమావేశం నిర్వహించి పత్తి పంట గురించి రైతులకు కల్పించారు. పత్తి పంట మార్చి, ఏప్రిల్ నెలలో కాకుండా జూన్ జులై నెలలలో సాగు చేయాలని తెలిపారు. అలాగే తేలికపాటి ఇసుక నేలలు మరియు ఎర్ర నేలలో పత్తి పంట సాగుకు అనుకూలం కాదని వారు తెలిపారు. పత్తి పంటలో మంచి దిగుబడి పొందడానికి ప్రధానంగా సరైన ఎరువుల, సూక్ష్మ పోషకాల యాజమాన్యం పాటించాల్సి ఉంటుందని వారు తెలి పారు. పత్తి పంటకు దుక్కిలో 150 కేజీలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, అలాగే పైపాటుగా 30, 60, 90 రోజులలో 35 కిలోల యూ రియా మరియు 15 కిలోల మ్యురేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలని 45, 75 రోజులకు మెగ్నీషియం సల్ఫేట్ ను 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి బాగా తడిచే విధంగా పిచికారి చేసుకోవాలని వారు సూచించారు. 60, 90 రోజులకు బోరాక్స్ ను 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పంట ఆశాజనకంగా లేక పోవడానికి ప్రస్తుత వర్షాభావ పరిసి ్థతులు మరియు గాలిలో తేమశాతం తక్కువగా ఉండటం కూడా ఒక కారణమని సూచించారు. చౌడు నేలల్లో పంటలు సాగు చేయడానికి ముందు రైతులు పశువుల ఎరువుతో పాటు పచ్చి రొట్టె ఎరువులు తప్ప నిసరిగా వేసుకుని సరైన ఎరువుల యాజమాన్యం పాటించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నివేదిత, ఏఈఓ అంజాద్, విహెచ్ఏ గోవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

# నలుగురు అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా చంద్రగిరి సబ్ డివిజన్, భాకరాపేట సర్కిల్, భాకరాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 6.00 గంటల సమయంలో చిన్నగొట్టిగల్లు మండలం, మదనపల్లి-తిరుపతి ఎన్‌హెచ్-71 జాతీయ రహదారిపై భాకరాపేట ఘాట్ రోడ్డు లో అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన 4గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి సుమారు 41,53,000/- రూపాయల విలువ గల 1051 కేజీల బరువు ఉన్న 42 ఎర్రచందనం దుంగలను, ఒక ఐచర్ ట్రక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన ముద్దయిలందరూ తమిళనాడు రాష్ట్ర ప్రాంతానికి చెందిన వారే కావడం గమనార్హం. బుధవారం నాడు తిరుపతి జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. అరెస్ట్ అయిన ముద్దాయిల వివరాలు: 1. జె.రాజ్ కుమార్, తండ్రి లేట్ పి.జయవేలు, వయస్సు 29 సంలు, వేలూరు జిల్లా, తమిళనాడు.2. ఆర్. భరత్, తండ్రి లేట్ రాజేంద్రన్, వయస్సు 35 సంలు, తిరువన్నామలై జిల్లా, తమిళనాడు. 3.సి.గోకుల మారన్, తండ్రి చిదంబరం, వయస్సు 30సంలు, తిరువన్నామలై జిల్లా, తమిళనాడు.4. ఏ. శరవణన్, తండ్రి అన్నమలై, వయస్సు 39 సంలు, తిరువన్నామలై జిల్లా, తమిళనాడు.కేసు వివరాలు: జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టి, కట్టడి చేయడానికి ప్రత్యేకమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని గట్టి చర్యలు తీసుకోవాలని ఇది వరకే జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా అవసరమైన ప్రతిచోట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి రోజు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు. ఈరోజు 19.07.2023వ తేదిన ఉదయం 6.00 గంటల సమయంలో భాకరాపేట సి.ఐ తులసి రాం, యస్.ఐలు ప్రకాష్ కుమార్, వెంకటేశ్వర్లు మరియు వారి సిబ్బంది చిన్నగొట్టిగల్లు మండలం, మదనపల్లి--తిరుపతి చీఈ-71 జాతీయ రహదారిపై భాకరాపేట ఘాట్ రోడ్లో అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లను నలుగురిని గుర్తించి అరెస్ట్ చేసి, సుమారు 41 లక్షల రూపాయల విలువగల 42 ఎర్రచందనం దుంగలు, ఒక ఐచర్ ట్రక్ ను స్వాదీనం చేసుకోవడమైనదన్నారు. పట్టుబడిన ముద్దాయిలలో ఇద్దరిపై ఇప్పటికే మన రాష్ట్రంలో పాత కేసులు ఉన్నాయి. ఏ1 రాజ్ కుమార్ పై 04 ఎర్రచందనం కేసులు, 2 భరత్ పై 02 ఎర్రచందనం కేసులు నమోదు అయినట్లు తెలిసింది. మిగిలిన ఇద్దరిపై కూడా పక్క జిల్లాలలో గానీ, ఇతర రాష్ట్రాల్లో గానీ ఏమైనా కేసులు నమోదయి ఉన్నాయా అని ఆరా తీస్తున్నామన్నారు. వీరు ఎర్రచందన దుంగలను కోడూరు నుంచి చెన్నైకు తరలించాలనే ఉద్దేశ్యంతో హైవే మార్గం లో ఎక్కువ తనిఖీలు ఉన్నందున పట్టుబడుతామని భావించి, ప్రత్యామ్యాయ మార్గంగా భాకరపేట దారిని ఎంచుకుని వయా బాకరాపేట, పాకాల, పెనుమూరు మీదుగా తరలిస్తుండగా నిఘా వ్యవస్థ యొక్క సమాచారం మేరకు ఈరోజు ఉదయం భాకరాపేట ఘాట్ రోడ్డు నందు మాటు వేసి, వారిని చుట్టుముట్టి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ ముఠాకు ప్రధాన సూత్రధారి శేఖర్ చెన్నై నగరానికి చెందిన ముద్దాయి, వీరికి మార్గదర్శకత్వం చేసిన మరొక ముద్దాయి రమేష్ తిరువన్నామలై జిల్లా వాసి. ఈ ముద్దాయిలిద్దరూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరందరూ ఎర్రచందన దుంగలను శేషాచలం అడవి ప్రాంతంలో నరికించి తమిళనాడు రాష్ట్రానికి అక్కడి నుండి విదేశాలకు తరలించే వారని ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ప్రత్యేకమైన నిఘా వ్యవస్థ బృందాన్ని ఏర్పాటు చేసి ఉన్నాము. మరింత సమాచారం కోసం ఇతర రాష్ట్రాల్లో కూడా నిఘా ఉంచడం జరిగింది. శేషాచలం సంపదను కాపాడుకోవడం మన విధి, అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదు. ఇప్పటికే ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థ ద్వారా మరిన్ని దాడులు నిర్వహించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నామన్నారు. ఈ కేసు చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భాకరాపేట సర్కిల్ అధికారులు, సిబ్బంది అయిన సీఐ ఎం.తులసీరామ్, ఎస్ఐలు ప్రకాష్ కుమార్, వెంకటేశ్వర్లు, సిబ్బంది గురు స్వామి పిసి-2966, చరణ్ కుమార్ పిసి-2942, ప్రసాద్ ఏఆర్‌పిసి-1997, బాలసుబ్రమణ్యం హెచ్‌జి-289, బాలసుబ్రమణ్యం హెచ్‌జి-497 అయిన వారిని జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్., గారు అభినందించి, ప్రశంసాపత్రాలను అందజేశారు.

## శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. అలాగే పరిశ్రమల లోపల తరచుగా విద్యుత్ వ్యవస్థల నిర్వహణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తద్వారా ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఉత్పన్నం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. టెక్నికల్ విభాగానికి చెందిన విద్యుత్ అధికారులు మాట్లాడుతూ పరిశ్రమలు ఉపయోగించే విద్యుత్ వ్యవస్థలు, విధానాలలో తలెత్తే కొన్నిలోపాలను వివరించడంతో పాటు చేయాల్సిన చేయకూడని పనులను సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు సీఎండీకి శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు విని, వాటి పరిష్కారం కోసం ఆయన చూపుతున్న ఆసక్తి, సులభతర వ్యాపారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోందన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ తీసుకుంటున్న వినూత్న చర్యలు తప్పక సత్ఫలితాలు ఇస్తాయన్నారు. ఫలితంగా పరిశ్రమలకు నిరంతరాయ మెరుగైన విద్యుత్ సరఫరా లభిస్తుందన్నారు. విద్యుత్ అంతరాయాలు మరియు ప్రమాదాలను నివారించడానికి, పవర్ ఇన్స్టాలేషన్ ప్రక్రియలో సరైన కాంట్రాక్టర్లు, నాణ్యమైన పరికరాలను ఎంపిక చేసుకోవాలని పరిశ్రమ వర్గాలకు ఆయన పిలుపునిచ్చారు. శ్రీసిటీలో మరింత మెరుగైన విద్యుత్ వ్యవస్థను నెలకొల్పే చర్యల్లో భాగంగా పలు సూచనలతో కూడిన వినతిపత్రాన్ని సీఎండీకి శ్రీసిటీ విద్యుత్ విభాగం అందచేసింది. సీఎండీతో పాటు సీజీఎం (ఫైనాన్స్) ధర్మజ్ఞాని, సీజీఎం (ఆపరేషన్స్) గురవయ్య, తిరుపతి సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీసిటీ విద్యుత్ విభాగం హెడ్ డిఎన్ రెడ్డి సమావేశ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సీఎండీ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

# సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించండి

- 40 పరిశ్రమల యూనిట్లకు 4.80 కోట్ల సబ్సిడీ మంజూరు
- జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, జులై 19, మనం న్యూస్ : జిల్లాలో ఉపాధి అవకాశాలు సష్టించే సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పరిశ్రమల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ రామలింగారెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్



జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి అవకాశాలు సష్టించే సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 40 సేవారంగ యూనిట్ల పరిశ్రమలకు 4.80 కోట్ల రూపాయలు సబ్సిడీ మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెండింగులో వున్న మూడు యూనిట్లకు సంబంధించి సంబంధిత అధికారుల నుండి నివేదికలు తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. తిరస్కరణకు గురైన 31 యూనిట్లకు సంబంధించి సంబంధీకులను కార్యాలయానికి పిలిపించి బ్యాంకింగ్ ప్రాసెస్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల జిల్లా మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. వివిధ బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న 69 దరఖాస్తుల మంజూరుకు సంబంధించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం రవీంద్రను కలెక్టర్ ఆదేశించారు. బనగానపల్లి మండలం పెట్నకోట సమీపంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ వరకు అప్రోచ్ రోడ్ నిర్మాణానికి తగు భూములను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ పియంఇజిపి స్టాండ్ అప్ ఇండియా, వైఎస్ఆర్ జగన్ అన్న బడుగు వికాసం, పథకాల అమలులో బ్యాంకులో విరివిగా రుణాలు ఇవ్వాలని కోరారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే క్రమంలో ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ మరియు బ్యాంకుల సమన్వయంతో అనేక నూతన పరిశ్రమలను స్థాపించడానికి కషి చేయాలని కోరారు.ఎస్సీ ఎస్టీ యొక్క ఆర్థిక అభివద్ధిలో భాగంగా మరింత ప్రోత్సాహకాన్ని అందించాలని కలెక్టర్ ను కోరారు.

## బలహీన వర్గాల మీద దాడులు పెరుగుతున్నాయి - వేల్పులగోపాల్



కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ వేల్పుల గోపాల్ బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రకాశం ఒంగోలు జిల్లా గిరిజన యువకు డిపై దాడిచేసి నోట్లో మూత్రం పోసి పైశాచికత్వంతో వ్యవహరించిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు మరలా పునరావతం కాకుండా చూడాలని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి శతాబ్దాలు గడుస్తున్నా ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్ లో రోజు రోజుకి పెరుగుతూనే ఉన్నాయి కావున జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వెంటనే ఇలాంటి ఘటనలకు పాటుపడిన వారిని శిక్షించాలని కోరుతున్నామన్నారు.

## 23న ఉమ్మడి కర్నూలు జిల్లా క్యారమ్స్ ఎంపిక పోటీలు

కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : జిల్లా క్యారమ్స్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన కర్నూలు లోని యునైటెడ్ క్లబ్ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి సీనియర్స్ పురుషుల ర్యాంకింగ్ క్యారమ్స్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్యారమ్ సంఘం కార్యదర్శి ఎస్.చెన్నకేశవరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ ను కనబరిచిన క్రీడాకారులను ఈనెల 29 నుంచి 30 వరకు కష్ణా జిల్లా మచిలీపట్నంలో జరగబోయే 1 వ రాష్ట్ర స్థాయి క్యారమ్స్ ర్యాంకింగ్, పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు. మరిన్ని వివరాలకు 9247400100 ఫోన్ నెంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.

## నిరుపేద ఆటో డ్రైవర్లకు ఉచిత లైసెన్స్‌లు



శ్రీకాళహస్తి, జూలై 19, మనం న్యూస్ : శ్రీకాళహస్తిలోని నిరుపేద ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో ఉచితంగా లైసెన్స్‌లు మంజూరు చేయించారు. 60 మంది ఆటో కార్మికులకు బుధవారం ఉచితంగా లైసెన్సులు ఎంపీ గురుమూర్తి తో కలసి అయన లైసెన్స్‌లు అందజేశారు. ఆటో కార్మికులకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకి ఆజన్మాంతం రుణపడి ఉంటామని ఆటో డ్రైవర్లు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆటో కార్మికులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కరోనా కష్టకాలంలో కూడా ఆటో సోదరులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ నిత్యవసర సరుకులు, కూరగాయలు అందజేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గరెత్ విన్ ఓవెన్, నియోజకవర్గ పరిశీలకులు ఓడూర గిరిధర్ రెడ్డి, బి.ఎం.ఎస్.ఆర్ ఆటో యూనియన్ సురేష్ , ఖాదర్బాషా, జూమ్ లేషా, కన్నయ్య, శ్రీనివాసు, మోహన్, శ్రీనివాసరావు, ఫారుక్, శేఖర్, షాజహాన్, గోపి వెంకటేష్, శంకర్ రెడ్డి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా సమగ్ర అభివద్ధికై సిపిఎం పార్టీ చేపట్టిన మహా పాదయాత్రకు మద్దతు ఇవ్వండి

- ప్రజలకు సిపిఎం పార్టీ పిలుపు







కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : కర్నూలు జిల్లా సమగ్రాభివద్ధి, సాగునీరు తాగునీరు ప్రాజెక్టుల నిర్మాణం, యువత ఉపాధి కల్పించాలని కోరుతూ జూలై 26 నుండి సిపిఎం పార్టీ చేపట్టిన మహా పాదయాత్రకు జిల్లాలోని మేధావులు ఉద్యోగులు కార్మికులు యువ తీ యువకులు మహిళలు దళితులు మైనార్టీలు చేతివత్తిదారులు అంద రూ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యద ర్శి గౌస్ దేశాయ్ విజ్ఞప్తి చేశారు. సుందరయ్య భవన్లో ఏర్పాటుచే సిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జూలై 26వ తేదీన ఉదయం 9 గంటలకు ఆదోని పట్టణంలోని పాత బస్టాండ్ లో బహిరంగ సభ జరిపి పాదయాత్ర ప్రారంభమవుతుందని ఈ పాదయాత్రను ప్రారంభించడానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గారు ఎంఏ గఫూర్ గారు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. అలాగే జూలై 31వ తేదీన జరుగు మహా మహా ధర్నాకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు గారు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి రాజకీయంగా అత్యున్నత పదవులు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించినప్పటికీ పాలకుల స్వార్థ బుద్ధితో కర్నూలు జిల్లా వెనుకబాటు కు గురైందని, రాష్ట్ర విభజన, జిల్లా విభజన అనంతరం ఎలాంటి ఆదాయ వనరులులేక .సాగునీరు, తాగునీరు , పారిశ్రామికంగా, విద్యా, వైద్య, పరంగా వెనకబడిపోయిందని ఆయన విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేయలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, వలసలు ఆపాలని, జిల్లా సమగ్ర అభివద్ధికి పదివేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 8 వేల కోట్లు కేటాయించి వేదవతి రిజర్వాయర్ నిర్మాణం, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం, ఆర్డీఎస్ కుడి కాలువ పనులు పూర్తిచేయాలని హంద్రీనీవా ద్వారా 106 చెరువులకు నీళ్ల నింపాలని తద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించి వలసలు ఆపే విధంగా కషి చేయాలని ఆయన కోరారు . యువతకు ఉపాధి కల్పించే దిశగా ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్, రైల్వే వ్యాగన్ వర్క్ షాపు నిర్మాణం ఆయన డిమాండ్ చేశారు. మూడు రాష్ట్రాలకు తలమానికగా ఉన్న కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని నిమ్స్ తరహాలో అభివద్ధి చేయాలని అందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పేరుకే యూనివర్సిటీలు ఉన్నాయి కానీ వాటిలో ఫ్యాకల్టీ, కోర్సులు లేకపోవడంతో పై చదువులు చదవాలననే విద్యార్థులకు నిరాశ మిగులు తుందని ఆయన తెలిపారు.విద్యారంగా అభివద్ధి కోసం యూనివర్సిటీలకు నిధులు, కోర్సులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతులు పండించిన పంటల నిల్వ కొరకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకష్ణ, కె.వి.నారాయణ గార్లు మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్న పాలకులకు గాని అధికారులకు గాని చీమకుట్టినట్టు కూడా లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసే కంపెనీలపై ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదొ ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారు ఘాటుగా విమర్శించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రజలు వలసలు పోకుండా వ్యవసాయ కూలీలకు రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు 600 దినసరి కూలీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్, రాముడు, అలివేలమ్మ, గురు శేఖర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- నేడు కర్నూల్ నగర ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం

కర్నూల్, జులై 19, మనం న్యూస్ : ఏఐటీయూసీ, జిల్లా కార్యాలయంలో ఆటో యూనియన్ నగర అధ్యక్షులు విరామ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్ జి చంద్రశేఖర్ ఆటో యూనియన్ నగర కార్యదర్శి హాజరై ప్రసంగించారు. ఆటో యూనియన్ నగర కార్యదర్శి కష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెరుగుతున్నటువంటి డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు నియంత్రించాలి నిత్యవసర ధరలు ఆటో కార్మికుల జీవితం తక్షణమే ఆటో రంగా న్ని ఒక పరిశ్రమగా గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం పెంచినటువంటి ఈ చలానా రేట్ల వలన ఈ చలానాల ఫైల్ వేయడం వల్ల ఆటో




కార్మికుల జీవనం దుర్భరమైందని తక్షణమే ఈ చలానా విధానాన్ని రద్దు చేయాలని పెంచిన ఈ చలన ఫైల్లరేట్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నగర ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు, ఆటో యూనియన్ ఈశ్వర్ రెడ్డి, సోమన్న లవ కుమార్,రమణ, మద్దిలేటి, కష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దిశ వన్ స్టాప్ కేంద్రం, మానసిక వికలాంగుల వార్డును పరిశీలించిన న్యాయమూర్తి



కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎన్.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు దిశ వన్ స్టాప్ కేంద్రం, మానసిక వికలాంగుల వార్డును కర్నూలు ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి, అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు, ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత



ఉన్నత అధికారుల దష్టికి తీసుకొనివేళతాము అని తెలియజేశారు. అక్కడ ఉన్న మహిళలకు, మానసిక వికలాంగులకు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు, సైకియాట్రిక్ డా. నాగేశ్వర రావు, తదితరులు పాల్గొనారు.

## మున్సిపల్ కార్మికుల దశల వారి ఆందోళనలను జయప్రదం చేయండి

కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళనలు జయప్రదం చేయాలని సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు కార్మికులకు పిలుపునిచ్చారు జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చిందని అందులో కాంట్రాక్ట్ కార్మికులందరికీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చాడని నాలుగు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికి రెగ్యులర్ చేయలేదని అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ కార్మికులు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ అనేక ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని విమర్శించారు కావున మున్సిపల్ కార్మికులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20. 21 తేదీలలో నిరసన కార్యక్రమాలు 27వ తేదీన ముట్టడి కార్యక్రమం ఆగస్టు 7వ తేదీన కలెక్టరేట్ దగ్గర ధర్నా కార్యక్రమం ఆగస్టు 15 తర్వాత సమ్మెకు వెళ్లడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళనలలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## కళ్యాణ్ ఫౌండేషన్ అధినేతకు మహాత్మా గాంధీ ఇంటర్నేషనల్ అవార్డు 2023




కుప్పం, జూలై 19, మనం న్యూస్ : కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధినేత డా.ఎం.పవన్ కళ్యాణ్ కి ప్రతిష్టాత్మక మహాత్మా గాంధీ ఇంటర్నేషనల్ అవార్డు-2023 వరించింది. డబ్ల్యుఏసి బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ వారు ఈ అవార్డును డా.ఎం.పవన్ కళ్యాణ్ కి ఆన్లైన్ ద్వారా అందించారు. డబ్ల్యుఏసి వారు మాట్లాడుతూ గత సంవత్సరం కాలంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు ప్రకటించారు. ఇందులో భాగంగా కళ్యాణ్ ఫౌండేషన్ సొసైటీ అధ్యక్షుడు డా.ఎం.పవన్ కళ్యాణ్ కుమహాత్మా గాంధీ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డా.ఎం.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సమాజ సేవ చేసే వాళ్ళను ఎప్పుడైనా సొసైటీ గుర్తిస్తుం ది అన్నారు.ఇందులో భాగమే నా వచ్చిన అవార్డు అన్నారు.ఈ అవార్డు ను మా తాతలు అయిన రామయ్యకి,మారుకొండప్పకి అంకితం ఇస్తున్నట్లు డా.ఎం.పవన్ కళ్యాణ్ తెలిపారు.



## మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మోహన తంత్ర 2023 లోగో ఆవిష్కరణ




చంద్రగిరి, జూలై 19, మనం న్యూస్ : ఏ రంగంపేటలోని సాయినాథ్ నగర్. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలోని మోహన్ మంత్ర 2023 లోగో ఆవిష్కరణ జరిగింది. ఇందులో భాగంగా బుధవారం వెబ్ సైట్, కల్చరల్, టెక్నికల్, స్పాన్సర్షిప్ బ్రోచర్ ఆవిష్కరించారు. అక్టోబర్ 19 20 21 తేదీలలో మోహన్ మంత్ర 2023 జాతీయస్థాయిలో నిర్వహించడానికి మోహన్ బాబు విశ్వవిద్యాలయం ప్రోగ్రాం ఆర్గనైజింగ్ చాన్సులర్ మంచు విష్ణు తగిన ఏర్పాట్లు చేయడానికి సన్నాహాలు చేపట్టనున్నారు. ఎం బియు వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు మాట్లాడుతూ పలు రంగాలలో విద్యార్థుల ప్రతిభను వెనుక తీయడమే మోహన్ మంత్ర ముఖ్య ఉద్దేశంమని అన్నారు. పలు కాలేజీ నుండి సుమారు 30 వేల మంది పైగా విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య సారథి, డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ బి రవిశేఖర్, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, అర్చిత బసిక్, ఆచార్య రవిచంద్, నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శంకరప్ప మృతికి సంతాపం తెలిపిన టిడిపి నేతలు



రామమకుప్పం, జూలై 19, మనం న్యూస్ : రామకుప్పం మండల టి. డి. పి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శంకరప్ప ప్రమాదవ శాత్తు మృతిపట్ల టి. డి. పి నేతలు బుధవారం సంతాపం తెలియ జేశారు శంకరప్ప మంగళవారం గడ్డురు గ్రామంలో తమ నివాసం వద్ద నిచ్చేనపై నుండి జారిపడి తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతి చెందడంతో పోలీసులు విచారణ జరిపి ఆయన మృత దేహాన్ని కుప్పం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్ధం చేసి బుధవారం ఆయన మృత దేహాన్ని స్వగ్రామమైన గడ్డురు గ్రామానికి తరలించారు ఆయన ప్రమాదవశాత్తు మృతికి పార్టీకి తీరని లోటని ఆయన మృతి పట్ల టి.డి.పి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సంతాప వ్యక్తం తెలియజేశారు శంకరప్ప తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు ఎనలేవని కొనియాడారు ఈయన మృతిపట్ల కుప్పం మాజీ రెస్కో ఛైర్మెన్ మునిరత్నం మండల టి.డి.పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి.ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అద్యక్షుడు మునస్వామీ మాజీ వైస్ ఏ.ఎంసి ఆద్యక్షుడు గంట్లగౌడు యువత అధ్యక్షుడు విశ్వనాథ్ నరసింహులు టి.వి రవి, రామమూర్తి విజయ్ సుబ్రహ్మణ్యం మహ్మద్ రఫీ పెరుమాలు పరశురామ్ క్లస్టర్ ఇన్ చార్జీలు పంచాయితీ టి.డి.పి నేతలు శంకరప్ప కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన భౌతికాయనికి పూలమాల వేసి నివాళర్పించారు

## ప్రతిపక్షం టీడీపీ ఆరోపణలు అర్థరహితం: తప్రోజ్



రామకుప్పం, జూలై 19, మనం న్యూస్ : కుప్ప ం నియోజకవర్గం లో వైఎస్సార్సీపీ పార్టీ పై ప్రతిపక్ష పార్టీ టీడీపీ పార్టీ పరిశీలకుడు ఖాదర్ షరీఫ్మం గళవారం చేసిన ఆరోపణలు సరికాదని వైఎస్సార్సీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ తప్రోజ్ బాషా బుదవారం ఖండించారు. ముఖ్య మంత్రి వర్యులు శ్రీ జగన్ గారికి రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ వర్గాలకు సమన్యాయంతో పాలిస్తున్నారన్నారు రాబోవు ఎన్నికలలో వై.సి.పి ప్రభుత్వం భారీ మెజార్టీతో 175 స్థానాలు గెలుపు తథ్యమన్నారు. రాష్ట్రంలో ఎస్టీ ఎస్సీ మైనార్టీలపై ఎక్కడా దాడులు జరగలేదన్నారు. కుప్పం నియో జకవర్గంలో ఇంత వరకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దొంగ ఓట్లతో ఆసరాగా చేసుకొని గెలుస్తున్నరని రాబోవు ఎన్నికల్లో కుప్పం నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా భరత్ చంద్రబాబుపై మెజా ర్టీతో గెలుపొంది వైఎస్సార్సీపీ జెండా ఎగరు వేస్తామని ధీమా వ్యక్తంచేశారు.

## 22, 23 తేదీలలో కడపలో పీడీఎస్‌యూ క్లాసులు

- రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను, జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి
- ఇంటర్ బోర్డు నుండి 126 కోట్లు దారి మళ్ళించిన ప్రభుత్వం కేవలం 16కోట్లతో ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వలేదా?
- ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలి
- కార్పొరేట్,ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలి
- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు - రఫీ



కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఈనెల 22,23 తేదీలలో కడప నగరంలో భవనంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ తెలిపారు. బుధవారం నంద్యాల నగరంలోని పీడీఎస్‌యూ క్లాసుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రఫీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో 439 ప్రభుత్వ, 131 ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులలో నూటికి 70శాతం మంది మైనార్టీ విద్యార్థులేనని, ఈ కాలేజీల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదుల కొరత, లెక్చరర్ల లేమి వంటి సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వలేమని చేతులెత్తేసిందని విమర్శించారు. ఇంటర్ బోర్డులో ఉన్న 126 కోట్లను నాడు నేడు పనులకు, జగనన్న ఆణిముత్యాలకు దారి మళ్ళించిన ప్రభుత్వం కేవలం 16 కోట్లతో ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వొచ్చని, కాని ప్రభుత్వానికి మాత్రం చేతులు రావడం లేదన్నారు. గత సంవత్సరం ప్రతిష్టాత్మకంగా 292 హై స్కూల్స్‌లో తీసుకువచ్చిన హై స్కూల్ ప్లస్ (ఇంటర్) విద్య అట్టర్ ప్లాఫ్ అయ్యిందన్నారు. బుక్స్, ల్యాబ్, లెక్చరర్స్ లేక 70 శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్నారు. 100 హై స్కూల్ ప్లస్‌లో జీరో శాతం వచ్చిందన్నారు. దీని నుండి గుణపాఠాలు తీసుకుని ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నారాయణ, శ్రీచైతన్య, భాష్యం, వంటి కార్పొరేట్, ప్రయివేట్ కాలేజీలు లక్షల రూపాయలు దోచుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రమాణాలు పాటించకుండా, గుర్తింపు లేకుండా, అనధికారికంగా కాలేజీలు, హాస్టల్స్ నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని రఫీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై, విద్యారంగ సమస్యలపై ఈ క్లాసులలో, జనరల్ కౌన్సిల్లో చర్చించి, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. కడపలో రెండు రోజుల పాటు జరిగే క్లాసులను, జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని రఫీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షైక్.షాహిద్, వినోద్, ఉపాధ్యక్షుడు నవీన్, సహాయ కార్యదర్శి గిరి, నాయకులు మనోహర్, విజేంద్ర, పవన్, వంశీ, వినయ్, రవి, నాయక్,హరి,కిరణ్‌పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యంగా..

- సంక్షేమ పథకాల అమలు : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి



కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : వైఎ స్సార్సీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని నియోజకవర్గ సీనియర్ నాయకుడు 'ఎర్రకోట జగన్మో హన్ రెడ్డి' పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటెకల్ సచివాలయం 1 కోడ్ (11390566) నందు మొదటి రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి ఎన్ని ఆర్థిక అడ్డంకులు వచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దారని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామంలోనే విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు, వ్యవసాయ సామగ్రి అందిస్తున్నారని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వేంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, ఎంపీపీ, సర్పంచ్, కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

తొట్టంబేడు, జులై 19, మనం న్యూస్ : రాంబట్లపల్లి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, కాపీ రైటింగ్ బుక్స్, పలకలు, జామెంట్రీ బాక్సులు, వాటర్ బాటిల్స్, పెన్నులు, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్, మిఠాయిలను నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పంపిణి చేశారు. ఈసందర్భంగా గ్రామంలో పింఛన్ రావట్లేదని ముగ్గురు కుటుంబాలు తెలపడంతో వాళ్లకి సొంత డబ్బులతో పింఛన్ అందించారు. ఇటీవల గ్రామంలో వివాహాలు, గృహప్రవేశాలు చేసుకున్న వారికి వాళ్ళ ఇంటికి వెళ్లి గిఫ్ట్ లను అందజేసి చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరి, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బాలాజీ రెడ్డి, వైస్ సర్పంచ్ హరి, రామ్, లక్ష్మణ్, గోపి, రాజా, రాజు, శరత్, శ్రీను, భరత్, తరుణ్, నాగరాజు, మోహన్, కిష్టయ్య, నితీష్, శంకరయ్య, గుణ, శివ, వెంకటేష్, సుబ్బు, కిషోర్, రాము, భాస్కర్, ప్రతాప్, పవన్, భాను, మహేష్, రాజేష్, పోలయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న వ్యవసాయాన్ని పండగలా మార్చారు : ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి





నంద్యాల, జులై 19, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వ్యవసాయానికి ఇచ్చినంత ప్రాధాన్యత దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేదన్నది అతిశయోక్తి కాదు. గత ప్రభుత్వంలో టీడీపీ అధికారంలో చంద్రబాబునాయుడు వ్యవసాయం దండగ అని రైతన్నలను అవమానపరిచాడు. నేడు జగనన్న ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా మార్చి రైతన్నలకు భరోసాగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి దేశంలో వ్యవసాయ విప్లవానికి శ్రీకారం చుట్టారని నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో 21 లక్ష80 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆర్బీకేను ఘనంగా ప్రారంభించి గ్రామ రైతన్నలకు అంకితమిచ్చారు. ఈ ఆర్బీకేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అధిక దిగుబడులు సాధించి రైతన్నలు సుభిక్షంగా, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి అమత్ పథకం ద్వారా నీటిని నిల్వచేసేందుకు సంప్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేశానికి రైతన్నలు వెన్నెముక లాంటి వారని, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భూమిక వ్యవసాయ రంగానికి ఉందన్నారు. రైతులు బాగుంటే దేశం, రాష్ట్రం తద్వార ప్రజలు అందరు సుభిక్షంగా ఉంటారని నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వినూత్నంగా దేశంలో ఎక్కడా ఏరాష్ట్రంలో లేని విధంగా ఏపీలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయరంగ అభివద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. ఏపీలో ప్రారంభించిన ఆర్బీకేలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని, వారు మన రాష్ట్రానికి వచ్చి ఆర్బీకేలను సందర్శించారన్నారు. రైతులు ఆర్బీకేలలో అందించే పంటల సాగు, తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు, అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందులు, తదితర అన్ని వివరాలను తెలుసుకొని రైతులు లాభాలను గడించాలని కోరారు. అలాగే గ్రామంలో దశాబ్దాల కాలం నుండి తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బందికి నేడు పరిష్కారం చేసేందుకు భూమి పూజ నిర్వహించి రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలను తీర్చేందుకు కషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, కష్ణారెడ్డి, పీపీ మధుసూధన్రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, సర్పంచ్ రామసుబ్బయ్య, తిరుపాల్రెడ్డి, అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా అభివృద్ధి కొరకు, పదివేల కోట్ల రూపాయలు, కేటాయించాలి : సిపిఎం డిమాండ్




కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : కర్నూలు జిల్లాను సర్వతో ముఖాభివద్ధి కోసం, పదివేల కోట్ల రూపాయలను, వైయస్సార్సీపి ప్రభుత్వం కేటాయించాలని, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు, షేక్ మొహమ్మద్ షరీఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ,ప్రచార పాదయాత్ర ఎస్ మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రచార యాత్ర ఎర్ర బురుజు, సాయిబాబా థియేటర్, ఎల్ బి ఎస్ నగర్, సెంట్రల్ లైబ్రరీ మరియు ఖండేరి, కల వీధి ,అలిషేర్ బాగ్, గడియారం హాస్పిటల్ వరకు సాగింది .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ షరీఫ్, అబ్దుల్ దేశాయ్, కే రామకష్ణ లు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అన్ని రకా లుగా అభివద్ధి చేయవలసిన ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు, రాయలసీమ ప్రాంతమే అత్యధికంగా వెనుకబడిన ప్రాంతమని, అందులో కర్నూలు రెండవ స్థానంలో ఉండేదని, ఇప్పుడు విభజన ఆంధ్ర ప్రదేశ్ అనంతరం అదే పరిస్థితి కొనసాగుతుందని, ఎక్కడ వేసిన గొంగళి, అక్కడే అన్న చందంగా ఉందని ,రాష్ట్రంలోనే అత్యధికంగా వెనుకబడిన జిల్లాగా కర్నూలుకి పేరు తెచ్చిన ఘనత పాలకవర్గాలదే అని వారు దుయ్యబట్టారు. ఉమ్మడి జిల్లా నుండి నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత మరీ దారుణంగా, మన జిల్లా పరిస్థితి ఏర్పడిందని, ఏడు మంది వైయస్సార్సీపి ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, ఒక కార్మిక మినిస్టర్ ఉన్నప్పటికీ ,ఒక ఎంపీ ఉన్నప్పటికీ, జిల్లా అన్ని రంగాలలో వెనక పడిపోవడానికి, వైఎస్ఆర్సిపి కారణం కాదా అని వారు ప్రశ్నించారు. అంగట్లో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ,అన్న చందంగా మన కర్నూలు జిల్లా పరిస్థితి మారిందని, ఇక్కడ ఎటువంటి పరిశ్రమలు గానీ ,ప్రాజెక్టులు గాని, యువతకు ఉపాధి గాని, లేకపోవడంతో ఇక్కడి, ప్రజానికమందరు కూడా కడుపు చేత పట్టుకొని, వలసలు పోవాల్సిన దుస్థితి పాలకవర్గాలది కాదా అని వారు ప్రశ్నించారు .ఈ జిల్లాలో పాలకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు నొక్కి చెప్పారు .వర్షాలు వల్ల పంటలు పండాల్సిందే తప్ప ఎటువంటి ప్రాజెక్టులు మనకు లేవు అని జిల్లాలో చుట్టూ కూడా తుంగ, భద్ర నది జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, మన ప్రాంత ఎడారిగా మారింది దీనికి కారణం ప్రభుత్వాలు కాద అని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఎనిమిది వేల కోట్ల రూపాయల కేటాయించాలని ,అప్పుడే మన జిల్లా సస్యశ్యామలంగా మారుతోందని ,కాబట్టి తక్షణమే ప్రభుత్వం పైన ఒత్తిడి, తీసుకురావడం కోసం, సిపిఎం పార్టీగా ఈనెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఆదోని నుండి, కర్నూలు దాకా జిల్లా సమగ్ర అభివద్ధి కోసం వందల మందితో పాదయాత్ర నిర్వహిస్తున్నామని, 31వ తేదీ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని కాబట్టి మన జిల్లా సస్యశ్యామలం కోసం, జిల్లా సర్వతో ముఖాభివద్ధి కోసం ,పాలక పక్షాలను ముద్దాయిలుగా నిలదీసి, ప్రశ్నించి, మనకు రావాల్సిన ,హక్కుల సాధన కోసం, సిపిఎం పార్టీకి అండదండలు అందిస్తూ, ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్షావలి, నూర్ భాషా, ఘని ఖాన్ ,ఖలీల్ ఖాన్ ,సురేష్ ,ఎంపీ సుంకన్న ,ప్రకాష్, మనీ కుమార్, మద్దిలేటి ,మధు, వెంకటేశ్వర్లు మత్తయ్య ,ఎలీషా, తదితరులు పాల్గొనారు.

## పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ తరగతులను జయప్రదం చేయండి




కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : ఆగస్టు 16, 17,18 తేదీలలో తిరుపతి నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ తరగతులను విజయవంతం చేయాలని పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం కె.భాస్కర్ పిలుపునిచ్చారు. స్థానిక తిరుపతి నగరంలో నారాయణపురంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిశేషులు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూషణం కె.భాస్కర్ మాట్లాడుతూ పీ డీ ఎస్ యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి జన్మించిన చిత్తూరు జిల్లా కేంద్రంలో తిరుపతి నగరంలో రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిందని ఈ విద్యా విధానం ద్వారా విద్య కాసాయికరణ ప్రైవేటీకరణ చేస్తూ విద్య వ్యవస్థను నాశనం చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ 3,4,5 తరగతులను విలీనం చేయడం ద్వారా 4200 ప్రాథమిక పాఠశాలలో మూసివేశారని అన్నారు. రాష్ట్రంలో ఏకోపాధ్యాయ ఉన్న పాఠశాలలు 9602 ఉన్నాయని అన్నారు. ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 6.41 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ బాలకార్మికులు గాను మిగిలిపోయారని అన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు జరుగుతున్నాయని ఈ తరగతులను జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా నాయకులు ధనశేఖర్,మహేష్, వినీత్, అశోక్, రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న గురురాజా స్కూల్ యాజమాన్యం : ఎఐఎస్‌ఎఫ్




నంద్యాల, జులై 19, మనం న్యూస్ : ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనిలో ఉన్నటువంటి గురురాజ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని, మౌలిక సదుపాయాలు లేక గురురాజా స్కూల్లో జాయిన్ అయినటువంటి విద్యార్థులు ఆ స్కూల్ మానుకొని మేము కట్టిన ఫీజులు మాకు తిరిగి ఇవ్వమని అడుగుతున్న నేపథ్యంలో గురు రాజా స్కూల్ యాజమాన్యం ఫీజులు తిరిగి ఇవ్వకుండా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా గురురాజ స్కూల్ యాజమాన్యం బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తూ పట్టణంలో అతివేగంగా బస్సులను నడుపుతున్నటువంటి సంఘటనలు కూడా జరుగుతున్నాయని వారు తెలిపారు. కావున నంద్యాల పట్టణంలోని గురురాజా స్కూల్ యాజమాన్యం చేస్తున్నటువంటి ఫీజుల దోపిడీ పైన, ఆ స్కూల్లో జాయిన్ అయి మౌలిక సదుపాయాలు లేక స్కూల్ లో జాయిన్ అయ్యి మానుకున్న విద్యార్థులకు విద్యార్థులు కట్టిన ఫీజులు తిరిగి వెనక్కి ఇప్పించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిఇఒ సుధాకర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కావున తక్షణమే డిఒఓ స్పందించి గురురాజా స్కూల్ యాజమాన్యంపై విచారణ చేపట్టి, స్కూల్ గుర్తింపు రద్దు చేసి ఆ స్కూల్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గురురాజా స్కూల్ ఎదుటనే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, అప్పటికి అధికారులు స్పందించకపోతే రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఆఫీస్ బేరర్స్ సురేష్, ప్రతాప్, ఎర్రి స్వామి, నంద్యాల పట్టణ నాయకులు వెంకటేష్, హనుమంతు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## జగనన్న గోరుముద్ద పథకం మెస్ చార్జీలు పెంచాలి

- నిత్యావసర వస్తువులు ఉచితంగా అందించాలి




కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : స్థానిక నంద్యాల పట్టణంలోని ఎఐటియుసీ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా ఎఐటియుసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివ బాలక ష్ణ పాల్గొని, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల నిత్యవసర వస్తువుల పెరుగుదలతో ఈ కార్మికులకు పెనుబారంగా ఈ పథకం మారిందని,మహిళా కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ పథకాన్ని కొన సాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకానికి మెస్ చార్జీలు పెంపుదల చేసి కార్మికుల వేతనాలు పెంచాలని (ఏఐటీయూసీ) స్థానిక నంద్యాల పట్టణ ఎఐటియుసీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి గురమ్మ, నంద్యాల జిల్లా ఎఐటియుసీ శ్రీనివాసులు, బనగానపల్లె ఎఐటియుసీ మండల కార్యదర్శి జి.కులాయి స్వామి స్వామి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## యాసిడ్స్, వినియోగం మరియు విక్రయాలపై అవగాహన



కర్నూలు సిటీ, జులై 19, మనం న్యూస్ : రసాయనాల (యాసిడ్స్) వినియోగంలో దుర్వినియోగం కాకుండా విక్రయదారులకు అవగాహన కల్పించాలని సదుద్దేశంతో కర్నూలు జిల్లా ఎస్పీ జి. కష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూలు పట్టణంలోని బంగారు షాప్స్, బంగారు ఆభరణములు తయారు చేసే స్వర్ణకారులు బంగారం కరిగించే వారికి రసాయనాల వినియోగంపై కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు పట్టణ డిఎస్పీ విజయశేఖర్ గారు గోల్డ్ స్మిత్ అసోసియేషన్ మెంబర్స్ కు , గోల్డ్ కరిగించే అసోసియేషన్ మెంబర్స్ కు దిపోసిజన్ ఆక్ట్ 1919 మరియు 2016 నియమ నిబంధనల గురించి వివరించారు. అధిక మొత్తంలో రసాయనాలను భద్రపరచడం వల్ల కలిగే అనర్థాల గురించి మరియు రసాయనాలను దుర్వినియోగపరచుకోకుండా మొదల గు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఆ రసాయనా లను కలిగి ఉండుటకు, అమ్ముటకు ,కొనుటకు, సంబంధించిన నియమ నిబంధనలను, లైసెన్స్ సంబంధించిన విషయాలపై వివరించటం జరిగింది. అంతే గాకుండా వాటిని అతిక్ర మించిన వారిపై చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ శ్రీనివాసులు ఉన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణంలోని వార్డుల అభివృద్దే లక్ష్యం

- 19వ వార్డులో పైప్ లైన్ నిర్మాణానికి భూమిపూజ



ఎమ్మిగనూరు, జులై 19, మనం న్యూస్ : ఎమ్మిగనూరు పట్టణంలోని అన్ని వార్డుల అభివద్ధి చేయడం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి లక్ష్యం అని, ఇందులో భాగంగానే 19 వార్డునందు మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో 19 వార్డు ఇందిరా నగర్ నందు 3 లక్షల వ్యయంతో మంచినీటి పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



| DATE | GROUP STAGE | VENUE |
|---|---|---|
| 30-AUG WED | PAKISTAN v NEPAL | MULTAN, PAK |
| 31-AUG THU | BANGLADESH v SRI LANKA | KANDY, SL |
| 2-SEP SAT | PAKISTAN v INDIA | KANDY, SL |
| 3-SEP SUN | BANGLADESH v AFGHANISTAN | LAHORE, PAK |
| 4-SEP MON | INDIA v NEPAL | KANDY, SL |
| 5-SEP TUE | AFGHANISTAN v SRI LANKA | LAHORE, PAK |
| | SUPER 4s | |
| 6-SEP WED | A1 v B2 | LAHORE, PAK |
| 9-SEP SAT | B1 v B2 | COLOMBO, SL |
| 10-SEP SUN | A1 v A2 | COLOMBO, SL |
| 12-SEP TUE | A2 v B1 | COLOMBO, SL |
| 14-SEP THU | A1 v B1 | COLOMBO, SL |
| 15-SEP FRI | A2 v B2 | COLOMBO, SL |
| | FINAL | |
| 17-SEP SUN | SUPER 4s - 1 v 2 | COLOMBO, SL |



# ఎట్టకేలకు కప్ షెడ్యూల్ వచ్చేసింది..!

## హైబ్రిడ్ మోడల్‌లోనే టోర్నీ.. సెప్టెంబర్ 2 భారత్ - పాక్ ఢీ..!

ఎట్టకేలకు ఆసియా కప్ షెడ్యూల్ విడుదలైంది. పాక్ క్రికెట్ బోర్డు, ఆసియా క్రికెట్ కౌన్సిల్ సంయుక్తంగా షెడ్యూల్‌ని విడుదల చేశాయి. ఈ సారి టోర్నీ హైబ్రిడ్‌లో మోడల్లో జరుగనున్నది. పాక్‌తో పాటు శ్రీలంకలో సైతం మ్యాచ్లు జరుగనున్నాయి. భారత జట్టు పాక్‌లో పర్యటించేందుకు నిరాకరించడంతో ఏసీసీ హైబ్రిడ్ మోడల్‌ను ప్రతిపాదించింది. అయితే, పాక్‌లోనే ఆడాలని మొదట పీసీబీ పట్టుబట్టినా చివరకు అంగీకరించింది. భారత్ తన మ్యాచులన్నింటిని శ్రీలంకలో ఆడనున్నది. సెప్టెంబర్ 2న పాక్‌తో భారత జట్టు తలపడనున్నది.

**తొలిమ్యాచ్ ముల్తాన్‌లో..**

టోర్నీలో ఆరు జట్లు పాల్గొననుండగా.. రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో భారత్, ఆతిథ్య పాకిస్థాన్, నేపాల్ జట్లు ఉన్నాయి. ఇక గ్రూప్-బీలో బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, శ్రీలంక ఉన్నాయి. ఆగస్టు 30న ముల్తాన్లో పాకిస్థాన్ - నేపాల్ మధ్య ఆసియా కప్ ప్రారంభ మ్యాచ్ జరుగనున్నది. అదే సమయంలో శ్రీలంక గడ్డపై తొలి మ్యాచ్ ఆగస్టు 31న బంగ్లాదేశ్- శ్రీలంక మధ్య క్యాండీ వేదికగా జరుగనున్నది.

**భారత జట్టు షెడ్యూల్..**

భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 2న దాయాది దేశం ప్యాక్‌తో క్యాండి వేదికగా ఆడనున్నది. ఆ తర్వాత అదే నెల 4న ఇదే మైదానంలో నేపాల్‌లో తలపడనున్నది. రెండు గ్రూపుల నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ ఫోర్ దశకు చేరుకుంటాయి. ఇందులో విజయం సాధించిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఇక ఆసియా కప్ 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరుగనున్నది.

### సెప్టెంబర్ 4న భారత్-పాక్

# హైవోల్టేజ్ మ్యాచ్




భారత్ - పాక్ జట్లు మరోసారి తలపడనున్నాయి. 2020 టీ20 ప్రపంచ కప్ తర్వాత ఆసియా కప్లో దాయాది దేశాలు పోటీపడనున్నాయి. ఆగస్టు 30న టోర్నీ ప్రారంభం కానుండగా.. మొత్తం 13 మ్యాచులు జరుగనున్నాయి. సెప్టెంబర్ 2న హైవోల్టేజ్ మ్యాచ్ భారత్ - పాక్ మధ్య జరుగనున్నది. శ్రీలంకలోని క్యాండీ వేదికగా మ్యాచ్ జరుగనున్నది. అయితే, ఆసియా కప్కు సంబంధించి ఇంకా అధికారిక షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం డ్రాఫ్ట్ షెడ్యూల్ను పీసీబీ సిద్ధం చేసింది. పాక్లోని ముల్తాన్లో ఆసియా కప్ ప్రారంభ మ్యాచ్ పాక్ - నేపాల్ జట్ల మధ్య జరుగనున్నది. సెప్టెంబర్ 17న శ్రీలంక రాజధాని కొలంబోలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్, నేపాల్తో పాటు పాకిస్థాన్ గ్రూప్-ఏలో ఉండగా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్-బీలో ఉన్నాయి. ప్రతి గ్రూప్ నుంచి మొదటి రెండు జట్లు సూపర్ ఫోర్ దశకు అర్హత సాధిస్తాయి. ఇందులో తొలిస్థానంలో నిలిచిన జట్లు ఫైనల్కు వెళ్లనున్నాయి. ఒకే గ్రూప్లో భారత్ -పాక్ సూపర్ ఫోర్ చేరితే మరోసారి సెప్టెంబర్ 10న క్యాండీ వేదికగా తలపడే అవకాశం ఉండనున్నది. ఇక ఈసారి ఆసియా కప్ 50 ఓవర్ల ఫార్మాట్లో జరుగనున్నది. తొలి మ్యాచ్ పాకిస్థాన్లోని ముల్తాన్లో జరుగనున్నది. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 17న కొలంబోలో జరగనుంది. సెప్టెంబర్ 3న లాహోర్‌లో బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, సెప్టెంబర్ 5న శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్ జట్లు తలపడనున్నాయి. టోర్నీలో మొత్తం 13 మ్యాచులు జరగనున్నాయి. భారత కాలమానం ప్రకారం.. మ్యాచ్లు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభంకానున్నాయి. ఈ సారి ఆసియా కప్ వన్డే ఫార్మాట్‌లో జరుగనుండగా.. అక్టోబర్ 5 నుంచి ప్రారంభమయ్యే వన్డే ప్రపంచ కప్‌కు సన్నహాంగా ఆసియాకప్ ఉపయోగపడనున్నది.

# ఇషాన్‌ను బర్త్ డే గిఫ్ట్ అడిగిన రోహిత్ శర్మ..



టీంఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తోటి ఆటగాళ్లతో ఎంతో సరదాగా ఉంటాడు. మైదానంలో ఇతర ఆటగాళ్లను ఇంటర్వ్యూలు చేస్తూ ఆటపట్టిస్తుంటాడు. తాజాగా టీంఇండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ ను ఆటపట్టించాడు. బర్త్ డే బాయ్ ఇషాన్ ను గిఫ్ట్ కావాలని కోరాడు.ప్రస్తుతం టీం ఇండియా జట్టు కరీబియన్ దీవుల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. విండీస్‌తో రెండో టెస్టు గురువారం నుంచి ప్రారంభం కానుంది. కాగా, వెస్టిండీస్ తో తొలి టెస్టు ద్వారా సుదీర్ఘ ఫార్మాట్ లో అడుగుపెట్టిన ఇషాన్ కిషన్.. అక్కడే తన పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సందర్భంగా బర్డే వేడుకలు, ఆ సందర్భంగా జరిగిన సరదా సంభాషణలకు సంబంధించిన వీడియోను బీసీసీఐ పంచుకొంది. రేపు మ్యాచ్ ఉండటంతో కెప్టెన్ రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఉండగా.. అప్పుడు ఇషాన్ ప్రాక్టీస్ ముగించుకొని డగౌట్ వైపు వెళ్లాడు. అదే సమయంలో రిపోర్టర్ ఒకరు 'ఇషాన్ బర్త్ డేకు మీరు ఏం గిఫ్ట్ ఇస్తారు..?' అంటూ రోహిత్ ను ప్రశ్నించాడు.దీనికి హిట్ మ్యాన్ స్పందిస్తూ.. ఈ ప్రశ్న ఇషాన్ నే అడుగుదామని చెప్పి.. 'నీకేం బహుమతి కావాలి..?' అని అడుగుతాడు. రోహిత్ ప్రశ్నకు ఇషాన్ ఏం సమాధానం ఇవ్వకుండా నవ్వి ఊరుకుంటాడు. ఆ తర్వాత రోహితే కలగజేసుకొని.. ఇషాన్ కు అన్నీ ఉన్నాయి అని చెప్పి.. 'ఇషాన్ నువ్వే మాకు బర్త్ డే గిఫ్ట్ ఇవ్వు. విండీస్ తో రెండో టెస్టులో సెంచరీ సాధించు. ఇదే భారత జట్టుకు నువ్వు ఇచ్చే బహుమతి' అని రోహిత్ అంటాడు. బీసీసీఐ షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఆస్కార్ గెలుచుకున్నట్లు భావిస్తున్నా



చిన్న చిత్రంగా రిలీజ్ అయ్యి సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న చిత్రం బేబీ. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన తారాగణం గా నటించిన ఈ చిత్రంకి సాయి రాజేష్ రచన, దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్ కే ఎన్ నిర్మించారు. ఈ చిత్రం కి అన్నీ చోట్ల నుండి పాజిటివ్ రెస్పాన్స్ రావడం మాత్రమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లను రాబడుతోంది. ఈ చిత్రం ను చూసిన సినీ ప్రముఖులు, సినిమా పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సినిమా చూసిన డైరెక్టర్ సుకుమార్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ మేరకు నిర్మాత తన సంతోషం వ్యక్తం చేశారు. ఆస్కార్ అవార్డు వచ్చినట్లు ఫీల్ అవుతున్నా అని నిర్మాత పేర్కొన్నారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ నుండి అప్రిషియేషన్ కాల్ మరియు మెసేజ్ రావడంతో ఆ వ్యాఖ్యలు చేశారు. ఆర్య చిత్రంతో డిస్ట్రిబ్యూట ర్‌గా తన సినీ జీవితాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.



ఆలియా భట్

### హగ్ ఆలియాకు ఇవ్వు..

# నాకు ఝుంకాలు ఇవ్వు

## రణ్‌వీర్ సింగ్

రణ్‌వీర్ సింగ్ , ఆలియా భట్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాఖీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ'. ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ పతాకంపై కరణ్ జోహార్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. చక్కటి ప్రేమకథ, ఫ్యామిలీ ఎమోషన్స్ కలబోతగా తనదైన శైలి మేకింగ్‌తో కరణ్‌జోహార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారని సమాచారం. కాగా ప్రస్తుతం ఈ చిత్ర ప్రమోషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. అయితే ప్రమోషన్స్‌లో భాగంగా.. ఈ ఆన్-స్క్రీన్ జంట ఢిల్లీలోని వీధుల్లో చక్కర్లు కొడుతున్నారు. ఈ క్రమంలోనే ఆలియాకు ఓ అభిమాని సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చాడు. ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ఈవెంట్‌లో రణ్‌వీర్ సింగ్, ఆలియా భట్ జంట అభిమానులను పలకరిస్తుండగా.. ఓ అభిమాని సడన్‌గా వచ్చి ఆలియాకు ఝుమ్కాస్ గిఫ్ట్ ఇచ్చాడు. అయితే అభిమాని అలియాకు 'ఝుమ్కాస్' బహుమతిగా ఇవ్వడంతో, రణ్‌వీర్ ఆ అభిమానికి తిరిగి ఏమి కావాలని అడిగాడు. దీంతో ఆ ఫ్యాన్ స్పందిస్తూ.. రణ్‌వీర్ హగ్ చేసుకుంటానని తెలిపాడు. దీనిపై రణ్‌వీర్ సింగ్ సరదగా స్పందిస్తూ.. తు హగ్ అలియా కో దేదే, ఝుమ్కా ముఝే దేదే. తేరీ భాభి బాహోత్ ఖుష్ హో జాయేగీ (ఆలియాను కౌగిలించుకో, నాకు ఝుంకాలు ఇవ్వు.. మీ వదిన (దీపికా పదుకొనే) ఖుషీ అవుతుంది) అని రణ్‌వీర్ ఫన్నీ రిప్లయ్ ఇచ్చాడు. ఇక ఈ చిత్రంలోని 'వాట్ ఝుమ్కా పాట ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ధర్మ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ సినిమా జూలై 28న ప్రేక్షకులు ముందుకు రానుంది. దాదాపు ఆరేండ్ల విరామం తర్వాత కరణ్‌జోహార్ దర్శకత్వ బాధ్యతలు చేపట్టడం.. 'గల్లీబాయ్' చిత్రం తర్వాత రణ్‌వీర్ - అలియా జోడీ నటించిన చిత్రమిదే కావడంతో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ప్రీతమ్ చక్రవర్తి స్వరాలు అందిస్తుండగా.. బాలీవుడ్ లెజెండ్ నటుడు ధర్మేంద్ర, ప్రీతి జింటా, అంజలి ఆనంద్ , షబానా అజ్మీ తదితరులు ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# బాలీవుడ్ ఎంట్రీకి కీర్తి సురేష్ రెడీ



మన దక్షణాది సినిమా దగ్గర తన విలక్షణ నటనతో ఎంతగానో ఆకట్టుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కీర్తి సురేష్. మరి తెలుగు సహా తమిళ భాషల్లో ఎన్నో చిత్రాలు చేసి భారీ స్టార్డం అండ్ మార్కెట్ ని తెచ్చుకున్న ఈ యువ మహానటి అయితే ఇప్పుడు తన మొట్టమొదటి బాలీవుడ్ చిత్రాన్ని సైన్ చేసినట్టుగా తెలుస్తుంది. అయితే బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ తో అయితే కీర్తి సురేష్ కోలీవుడ్ భారీ హిట్ చిత్రం తేరి రీమేక్ లో అయితే నటించనున్నట్టుగా తెలుస్తుంది. ఈ చిత్రాన్ని ఒరిజినల్ గా దళపతి విజయ్ తో దర్శకుడు అట్లీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ చిత్రాన్ని హిందీలో అయితే అట్లీ ప్రొడ్యూస్ చేయనుండగా వీరు నటీనటులుగా చేయనున్నారని తెలుస్తుంది. మరి దర్శకుడు ఎవరు అనేది ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.

మనం సినిమా
manamcinema

### ప్రాజెక్ట్-కే కామిక్ కాన్ ఈవెంట్‌కు

# దీపిక దూరం.. కారణం ఇదే..!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం ప్రాజె క్ట్-కే . నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ గా ఈ చిత్రాన్ని రూపొంది స్తున్నా రు. ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను ప్రతిష్టాత్మక శాన్ డీగోకామిక్ కాన్ ఈవెం ట్‌లో రీలీజ్ చేయను న్నారు. ఒక భారతీయ సినిమా అంతర్జాతీ య స్థాయి లో కామిక్ కాన్లో తొలిసారి ఎంట్రీ ఇవ్వడం అనేది మామూలు విషయం కాదు. అలాంటిది ఈ వేదికపై ఒక తెలుగు సినిమా ప్రమోషన్లు స్టార్ట్ చేయ బోతుందంటే ప్రభాస్ అభిమానులకే కాదు.. టాలీవుడ్ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తి చూపు తున్నారు. మరోవైపు గ్లింప్స్ వచ్చేలోపే మేకర్స్ డార్లింగ్ అభిమానులను ఖుషీ చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ అప్డేట్‌లు ప్రకటిస్తున్నారు. ఇందులో భాగంగా రెండు రోజుల నుంచి మూవీటీమ్ వరుస సర్ ప్రైజ్‌లు ఇస్తోంది. మొన్న దీపికా పదుకొణె పోస్టర్‌ను రిలీజ్ చేయగా.. ప్రభాస్ లుక్‌ను పరిచయం చేసింది.ఇదిలా ఉండగా.. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కోసం చిత్ర యూనిట్ అంతా అమెరికా బయలు దేరి వెళ్లారు. ప్రభాస్, రానా, కమల్ హాసన్ ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. అయి తే, ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించిన హీరోయిన్ దీపికా పదుకొణె మాత్రం.. ఈ ఈవెంట్ కు హాజరు కావట్లేదు. ఇందుకు ఓ బలమైన కారణం ఉంది. ప్రస్తుతం హాలీవుడ్‌లో సమ్మె జరుగుతున్న విషయం తెలిసిందే. షూటిం గ్స్ అన్నింటినీ మధ్యలోనే నిలిపివేసి.. ధర్నాలు చేస్తున్నారు. ఈ సమ్మె కారణం గానే దీపిక ప్రాజెక్ట్-కే కామిక్ కాన్ ఈవెంట్ కు దూరంగా ఉంటున్నారు. హాలీవుడ్ స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్-అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ రేడియో అండ్ టెలివిజన్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో ఈ సమ్మె జరుగుతోంది. ఈ ఫెడరేషన్‌లో దీపికా కూడా ఓ సభ్యురాలే. సభ్యులంతా ఎటువంటి షూటింగ్స్‌లోనూ, అలాగే సినిమాకు సంబంధించిన ఎటువంటి ప్రమోషన్స్, ఈవెంట్స్‌లోనూ పాల్గొన కూడదు. అందుకే మద్దతుగా ప్రాజెక్ట్ కె టైటిల్ గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ కోసం.. శాన్ డీగో కామిక్ ఈవెంట్‌కు దీపిక దూరంగా ఉంటున్నారు. ఈ విషయాన్ని సినీ పరిశ్రమ వర్గాలు తెలిపినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అప్పుడే ఈ స్క్రీన్ యాక్టర్స్ గిల్ ఫెడరేషన్‌లో సభ్యురాలిగా చేరింది. ఇక ప్రాజెక్ట్ కేలో ప్రభాస్‌కు జోడీగా దీపికా పదుకొణె, దిశా పటానీ నటిస్తున్నారు. బిగ్ బి అమితాబ్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో కమల్ హాసన్ ప్రతి నాయకుడి పాత్రలో కనిపించబోతున్నాడు. వైజయంతీ బ్యాన్స్ అశ్వినీదత్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సంక్రాంతికి టార్గెట్ ఫిక్స్ చేసుకున్నా.. షూ టింగ్ ఇంకా చాలా పెండింగ్ ఉండటంతో అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.